# కర్నూలు | నంద్యాల వార్త

6 నవంబర్ , 2023 సోమవారం పేజీలు 4


## టీజీకి ఘనంగా స్వాగతం పలికిన కోడుమూరు ఆర్యవైశ్యులు



**కోడుమూరు, నవంబర్ 5, ప్రభాతవార్త :** మాజీ కేంద్రమంత్రి, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు టీజీ వెంకటేష్‌కు ఆదివారం కోడుమూరులో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. ఇటీవల జరిగిన ఆర్యవైశ్యుల కార్యవర్గం ఎన్నికల్లో ఆదోనికి చెందిన జిల్లా అధ్యక్షునిగా బద్రీనాథ్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆదోనిలో జరిగే జిల్లా అధ్యక్షుడు బద్రీనాథ్, జిల్లా ఉపాధ్యక్షులుగా ఎంపికైన లింగం బాలక్రిష్ణయ్య, ఎదిరి రమేష్‌బాబు, హనుమ లక్ష్మీనారాయణ, లింగం రమణయ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి కర్నూలు నుంచి టీజీ వెంకటేష్ ఆదోనికి వెళ్తూ మార్గ మధ్యలో కోడుమూరు నుంచి జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా ఎంపికైన లింగం బాలక్రిష్ణయ్య ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక ఆర్యవైశ్య సంఘం సభ్యులు అపూర్వ స్వాగతం పలుకుతూ పలువురు ఆర్యవైశ్యులు శాలువలు కప్పి పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం బాలక్రిష్ణయ్య ఇంటిలో కుటుంబ సభ్యులతో మాట మంతి చేసి తేనేటి విందును స్వీకరించారు. ఈ సందర్భంగా టీజీ మాట్లాడారు ఆర్యవైశ్యులంతా ఐక్యంగా ఉండి సంఘాన్ని అభివృద్ధివైపు తీసుకుపోవాలని ఆశాబావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ ఆర్యవైశ్యుల సంఘం అధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు, స్థానిక ఆర్యవైశ్యుల సంఘం నాయకులు బి.రాజయ్య, కల్కి నాగరాజు, పట్నం సుధాకర్, లింగం పెద్ద లక్ష్మయ్య, మురహరి నాగయ్య, అనంత రామక్రిష్ణ, సతీష్, అనంత శ్రీనివాసులు, బి.రఘురామయ్య, వల్లం కొండసురేష్, నరసింహయ్య, మెడికల్ షాపు రమేష్, క్రిష్ణాపురం శివయ్య, చిలుకూరు వెంకటేష్, బంకు గిడ్డయ్య, గుండ మల్లికార్జున, బిల్ల కంటి శ్రీను, ఆది రవీంద్ర, నటరాజ్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పెరుమాలి లక్ష్మి, కలికి వసుందరమ్మ, అనంతలక్ష్మీ, శోభారాణి, కుమారి, హానుమలక్ష్మీ, మయూరినిర్మల, ఎదిరే వరలక్ష్మీ, నూకల రాధిక, సారితీక, లింగం లక్ష్మీ, అనంత లావణ్య, లింగం దేవి, లింగం సౌజన్యం తదితరులు పాల్గొన్నారు.

## అకాలవర్షంతో తడిసిపోయిన.. మొక్కజొన్నపంట..!

**- ఆందోళనలో మొక్కజొన్న రైతులు**

**పగిడ్యాల, నవంబరు 5, ప్రభాతవార్త**

తుఫాను అవర్తనం, అల్పపీడనద్రోణివల్ల అకాలంగా వర్షంరావడంతో మొక్కజన్నపంట తడిసిముద్ద కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రమైన పగిడ్యాలలో సాయంత్రం ఊహించనివిధంగా వర్షంపడటం వల్ల పంటనూర్పిడి చేసి అరబెట్టిన మొక్కతడిసిపోవడంతో విచారం వ్యక్తం చేస్తున్నారు. వర్షం కొందరిమోదం కాగా మరికొందరికిఖేదంగా మారిందనీ రైతులు తెలిపారు. మెట్టపొలంలో సాగుచేసిన పొగాకు, మిరప మొదలగు పంటలకు ఈవర్షంవల్ల ప్రయోజనంవుందనీ, అయితే మొక్కన్న పంట చేతికి వస్తున్న నేపథ్యంలోఅకాలవర్షంతో పంటతడిసిపోవడం వల్ల ఇబ్బందులకు గురికావలసిన దుస్థితి నెలకొందని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని వివిధగ్రామాలలో మొక జొన్న 6170 ఎకరాలలో సాగుచేశారు. ఆశించిన దిగుబడిరాకున్నా సకాలంలోచేతికివచ్చిన పంట నూర్పిడి చేసి ఆరబెట్టిన నేపథ్యంలో మూల్గేనక్కపై తాడికాయపడ్డ చందంగా అకాలవర్షం పడిందనీ మొక్కజొన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



# హైకోర్టు ఆర్డర్స్.. రెవెన్యూ అధికారులకు పట్టదా..!

- ఏడుగురు అక్కాచెల్లెళ్ల మధ్య తండ్రి ఆస్తి వివాదం
- మొత్తం భూమి తనదేఅంటున్న నాలుగో అక్క
- తండ్రి ఆస్తి అందరికి చెందాలని కోర్టుమెట్లెక్కిన మిగతా ఆరుగురు
- కోర్టులో కేసు నడుస్తున్న నాలుగో అక్క శశికళ కొడుకులు పేరిట అక్రమంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ
- చేతివాటం ప్రదర్శించిన ఆస్పరి మండల తహాశీల్దార్
- కోర్టు దిక్కార చర్యలపై భాదిత మహిళలు ఆందోళన




మారుతున్న రాజకీయ వింత పోకడలో..లేక ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందనే ధీమానో..కానీ న్యాయస్థానాల ఆర్డర్స్ బేఖాతరు అవుతుండడం శోచనీయం. ఆస్పరి మండల పరిధిలోని కోర్టు ధిక్కార చర్యలకు పాల్పడిన ఘటనపై కథనం.

**ఆదోని, నవంబరు 5, ప్రభాతవార్త**
శశికళ దౌర్జన్యం అధికార అంగబలంతో అక్కాచెల్లెళ్లకు అన్యాయం చేయడంతో న్యాయం కోసం తోటి అక్కాచెల్లెళ్ల ధమయంతి, కృష్ణవేణి, పార్వతి, పుష్పావతి, మంజుల, ఎర్రమ్మలు హైకోర్టు మెట్లెక్కారు. భాదిత మహిళలు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామానికి చెందిన ఆర్ చిన్న హనుమంతరెడ్డి, చంద్రమ్మ దంపతులకు ఏడుగురు ఆడపిల్లలు సంతానం. కుమారులు ఎవరు లేరు. వీరికి మొత్తం 68ఎకరాల భూమి ఉంది. కుమారులు ఎవరు లేకపోవడంతో తల్లిదండ్రుల నుండి అబ్బిన వారసత్వ ఆస్తి ఏడుగురు అక్కాచెల్లెళ్లకు సమానంగా దక్కాల్సి ఉంది. ఏడుగురు కూడా ఆస్తిని సమానంగా పంచుకోవాలని గతంలో గ్రామపెద్దలు సైతం సూచించారు. అయితే తండ్రి ఆస్తి మొత్తం కాజేయాలని శశికళకు దురాశ కలిగింది. మిగిలిన అక్కాచెల్లెళ్లకు ఎవరికీ భూమిలో భాగాలు ఇచ్చేది లేదని వివాదానికి ఆజ్యం పోసింది. వారసత్వంగా చెందాల్సిన ఆస్తి ఏడుగురికి సమాన భాగాలు చేయాల్సిందేనని మిగతా ఆరుగురు మహిళలు పట్టుబట్టారు. అయితే శశికళ ససేమిరా అనడంతో న్యాయం కోసం 2011లో జిల్లా కోర్టులో కేసు వేశారు. ఈ ఆస్తికి చెందిన ఆర్‌ఓఆర్, అడంగల్ అన్నీ కూడా తల్లి చంద్రమ్మ పేరున ఉన్నాయి. ఒకవైపు భూవివాదం కోర్టులో నడుస్తుండగానే ఒకసారి 13ఎకరాలు, మరోసారి 7ఎకరాల భూమిని శశికళ తన కుమారులైన ఎల్ మల్లికార్జునరెడ్డి, ఎల్ లింగారెడ్డిల పేరున అక్రమంగా పట్టాదారు పాస్‌పుస్తకాలు చేసుకున్నారు. నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి పాస్ పుస్తకం ఇవ్వాలంటే ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికేట్ ఉండాలి, అయితే అలాంటి రూల్స్ ఏమీ పట్టించుకోకుండ గ్రామ విఆర్ఓ సుప్రజ, తహశీల్దార్ కుమారస్వామిలు ఇటీవల పాస్‌బుక్ జారీ చేసినట్లు భాదిత మహిళలు ఆరోపించారు. ఈ భూవివాదం చివరికి హైకోర్టు మెట్ల వరకు చేరింది. ఆరుగురు అక్కాచెల్లెళ్ల రిట్ పిటిషన్ నం.29932/2022లో డిస్ప్యూట్ కేసు హైకోర్టులో దాఖలు చేశారు. ఈ కేసులో జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్, పత్తికొండ ఆర్డీఓ, ప్రిన్సిపల్ సెక్రటరీ, రెవెన్యూలను ప్రతివాదులుగా చేరుస్తూ పిటిషన్ వేశారు.

• వివరాలు 2లో

## తాళం వేసిన.. ఇంటికి కన్నం..!

**- వరుస దొంగతనాలతో బాధ్యుల అందోళన**

**నంద్యాల క్రైం, నవంబరు 5, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలో వరుస బాధితులు అందోళన చెందుతున్నారు. ఇంటికి తాళం వేస్తే కన్నం. రూ.లక్షల్లో నగదు, బంగారు అభరణాలు దోచుకెళ్లిన సంఘటనలు ఎనో వున్నాయి. శనివారం ఎన్‌జిఒకాలనీలోని హౌసింగ్‌బోర్డులో సాఫ్ట్‌వేరు ఉద్యోగి ఇంటికి తాళం వేసి కడపకు తిరిగి వచ్చిచూసే సరికి గుర్తుతెలియని దొంగలు ఇంటితాళం పగలగొట్టారు. ఇంట్లోని బీరువాను పగలగొట్టి రూ.4 లక్షల నగదు, రూ.8 తులాల బంగారు దోచుకెళ్లారు. జరిగిన దొంగతనాలపై బాధ్యులు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు సిఐ ప్రభాకర్‌రెడ్డి, సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. దొంగలు దొంగతనానికి పాల్పడిన ఘటనపై అరా తీశారు. ఈమేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## ప్రేమ ఎంత మధురం... ప్రియురాలు అంత విషం..!

**- అనుమానస్పద స్థితిలో రైలు కింద మృతి...**
**- మృతిచెందిన అనంతరం స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌కు ఎంపిక**
**- నంద్యాల జిల్లా పెద్దకొట్టాల యువకుడి కథనం**

**నంద్యాల విద్య, నవంబరు 05, ప్రభాతవార్త:**
అమృతధారలు కురిపించే ప్రేమలో రకరకాలు ఉన్నాయని నేటి యువతీయువకులు ప్రేమ పట్ల ఆకర్షితులై చివరికి ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు జరుగుతున్నాయి. ప్రేమ ఎంత మధురంగా ఉంటుందో ప్రియురాలు అంత విషంగా మారిన సంఘటన నంద్యాల జిల్లా పెద్ద కొట్టాల గ్రామానికి చెందిన పెడిశల అనిల్ సంఘటన చోటు చేసుకుంది. వివరాల మేరకు అనిల్ తల్లిదండ్రులు సునీల్‌కుమార్, అన్నమ్మలు ఉమ్మడి కర్నూలు జిల్లాలో వైద్యశాఖ కార్యాలయం నందు డిప్యూటీ గణాంకాధికారిగా పనిచేస్తున్నారు. అతని రెండవ కుమారుడు అనిల్ దురదృష్టవశాత్తు అకాల మరణం చెందాడు. అనిల్ బీఎస్సీ మైక్రో బయాలజీ, ఎంఎస్సీలో పీజీడీసీఏ పూర్తి చేశాడని తెలిపారు. అనిల్ 2022లో స్టాఫ్ సెలక్షన్ కమిషన్‌లో పరీక్ష రాయగా టెక్నికల్ పోస్టు అర్హత సాధించి ఉద్యోగం సంపాదించాడు. మరణించిన అనంతరం ఈ ఉద్యోగం రావడంతో తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం. ఏ తల్లిదండ్రులకు ఇలాంటి పరిస్థితి రాకూడదని సోదరుడు అశోక్ జోషి తల్లిదండ్రులు సునీల్‌కుమార్. అన్నమ్మలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన పట్ల వారి బంధువులు, గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చనిపోక ముందు ఉద్యోగం వచ్చి ఉంటే బతికి ఉండేవాడేమోనని వారి బంధువులు పేర్కొంటున్నారు. అనిల్ ఒక అమ్మాయి పట్ల ఆకర్షితుడయ్యాడన్న విషయం తల్లిదండ్రులకు ఆలస్యంగా తెలిసినట్లు బంధువులు పేర్కొంటున్నారు. ఇతను హైదరాబాద్‌కు వెలుతున్నానని తల్లిదండ్రులకు చెప్పి వెళ్లాడు. అనుకోకుండా జడ్చర్ల సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద అనిల్ మృతదేహం పడి ఉండడం ఆస్టేషన్‌కు సంబంధించిన పోలీసులు తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడం జరిగింది. విషయం తెలిసిన తల్లిదండ్రులు సృహ తప్పిపోయి పడిపోయారు. బంధువులు చేరదీశారు. అనిల్ మృతిపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## అభివృద్ధి'కి కేరాఫ్‌గా.. డోన్..!

: శాశ్విత అభివృద్ధికి చిరునామాగా డోన్
: ప్రజల నమ్మకంతోనే ఇంతటి అభివృద్ధి
: రూ.1.10కోట్ల అభివృద్ధి పనుల ప్రారంభం
: ధానదర్మాలకు మల్కాపురం ఓ చిరునామా
: అభివృద్ధి జారతలో మంత్రి బుగ్గన రాజారెడ్డి



**డోన్, నవంబరు 5, ప్రభాతవార్త :** శాశ్వత అభివృద్దికి చిరునామాగా డోన్ నియోజకవర్గం మారిందని రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన రాజారెడ్డి స్పష్టంచేసారు. ప్రజలకు తాము గెలుచుకున్న ప్రభుత్వం ప్రజా ప్రతినిదుల మీద ఉన్న నమ్మకంవల్లే ఈ అభివృద్ధి సాధ్యమైందని ఆయన అన్నారు. ఆదివారం డోన్ మండలంలోని చిన్నమల్కాపురం మేజర్ పంచాయితీలో రెండు సచివాలయాలు, రెండు రైతు బరోసా కేంద్రాలను మంత్రి ప్రారంభించారు. రూ.1.10కోట్ల ఖర్చుతో ఈ ప్రభుత్వ భవనాలను నిర్మించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన మాట్లాడుతూ చిన్న మల్కాపురం గ్రామం ధానదర్మాలకు పెట్టింది పేరని అన్నారు. ఈ గ్రామానికే ధనదర్మాల ఊరుగా పేరును సంతరించుకుందని చెప్పారు. ఒక్క పంచాయితీ పరిదిలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రూ.10కోట్లు విలువైన శాశ్వత అభివృద్ది పనులు చేపట్టిందన్నారు. అక్కడే సచివాలయ భవనానికి స్థలాన్ని ధానమిచ్చిన దివంగత బుగ్గన సునీల్‌కుమార్‌రెడ్డిగారిని ఈ సందర్భంగా మంత్రి జ్ఞప్తికి తెచ్చుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్థలాన్ని విరాళంగా ఇచ్చిన ధాతల గుర్తుగా తీర్చిదిద్దిన దొంతిరెడ్డి చిన్న సుబ్బారెడ్డి దంపతుల విగ్రహాలను మంత్రి ఆవిస్కరించారు. స్వర్గీయ చిన్నసుబ్బారెడ్డి డోన్ ప్రాంతంలో చేసిన సేవలను మంత్రి కొనియాడారు. మల్కాపురం గ్రామ ప్రజల అభిమానం మరువలేనిదన్నారు. తనను గెలిపించిన ప్రజలకు బిడ్డలను చదివించుకొంటున్న 800మంది తల్లులకు అమ్మఒడికింద 3.70కోట్లు రూపాయలు పంపిణీ అయినట్లు ఆయన వెల్లడించారు. విద్యాదీవెన కింద 400మంది చిన్నారులకు రూ.కోటి, వసతి దీవెన కింద 315మందికి రూ.50లక్షలు, వ్యవసాయ రంగంలో దుక్కిదున్ని శ్రమిస్తున్న వేయిమంది రైతన్నలకు రూ.5కోట్లు, 900మందికి ఫించన్లు ద్వారా రూ.9కోట్లు, చేయూత ద్వారా రూ.1.80కోట్లు, నవరత్నాలద్వారా ఇంటిపట్టాలు పంపిణీచేసినట్లు ఆయన చెప్పారు. సంక్షేమం మాత్రమే కాకుండా రూ.20లక్షలతో ఎస్‌సి కమ్యూనిటీ భవనం, శ్మశానవాటిక, కోటితో రోట్లు డోన్ నియోపకవర్గ ప్రజల కోసం డోన్ పట్టణంలో వందపడకల ఆస్పత్రి, 350కోట్లతో గోరుకల్లు జలాశయం ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటింటికి తాగునీరు, 750కోట్ల రూపాయలతో బేతంచెర్లనుంచి డోన్‌వరకు జాతీయ రహదారి నిర్మాణం, మద్దిలేటి స్వామి అభివృద్ధికి రూ.50లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా మద్దిలేటిస్వామి క్షేత్రాన్ని దినదినాభివృద్ధి చెందిస్తున్నట్లు చెప్పారు.

**డోన్‌లో అభివృద్ధి పనుల పరిశీలన:** మల్కాపురం పర్యటనకు ముందు డోన్ పట్టణంలో పలు అభివృద్ధి పనుల పురోగతిని ఆయన పరిశీలించారు. 15లక్షలతో నిర్మిస్తున్న టెన్నిస్‌కోర్టు నిర్మాణ పనులను అడిగి తెలుసుకున్నారు. 2లో

## కరువుతో అల్లాడుతున్నా కనికరం లేదా..!

- అక్రమ కేసుల నమోదుపై ఉన్న శ్రద్ద రైతులపై లేదెందుకు..
- కరువు మండలాల ప్రకటనలోనూ రైతులను మోసం చేసిన వైసిపి ప్రభుత్వం
- రైతు ద్రోహిగా సిఎం జగన్ మిగిలిపోతారంటూ ఎద్దేవ..



**తుగ్గలి, నవంబరు 5, ప్రభాతవార్త** రాష్ట్రంలోని రైతులు, రైతు కూలీలు వర్షాభావ పరిస్థితుల వల్ల కరువుతో అల్లాడుతున్నా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి వారి మంత్రి వర్గానికి ఏ మాత్రం కనికరం లేదని వ్యవసాయ స్టీరింగ్ కమిటీ నాయకులు సోమిశెట్టి, చంద్రమోహన్‌రెడ్డి, కాల్వ శ్రీనివాసులు, పత్తిపాటి పుల్లారావు, బిసి జనార్ధన్‌రెడ్డిలతో పాటు మరింతమంది నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. ఆదివారం మండల పరిధిలోని జొన్నగిరి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద పత్తికొండ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబుతో కలిసి వ్యవసాయ స్టీరింగ్ కమిటీ నాయకులు జొన్నగిరి గ్రామానికి చెందిన రైతు ముళ్ల ఫరూక్ 4ఎకరాల ఆముదం పంటపొలాన్ని పరిశీలించారు. పంటసాగుకు రూ.50వేలు అప్పు చేసి సాగు చేయడం జరిగిందని అయితే వర్షాభావ పరిస్థితుల వల్ల ఆముదం పంట ఎండిపోయి పంట చేతికి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయానని ఆ రైతు వ్యవసాయ స్టీరింగ్ కమిటీ నాయకులకు విన్నవించారు. ఈ సందర్భంగా సోమిశెట్టి చంద్ర మోహన్‌రెడ్డి, పత్తిపాటి పుల్లారావు, కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ సిఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అనేక హామీలను ఇచ్చారని అయితే అధికారంలోకి వచ్చాక అన్నదాతకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఈ అబద్దపు హామీల వల్ల రాయలసీమలోని మెట్ట సేద్యం సర్వనాశనం.. 2లో

## వలసల జోరు.. ఖాళీ అవుతున్న గ్రామాలు..!

**- ఉపాధి లేక పట్టణ ప్రాంతాలకు వలసలు - జాడలేని ఉపాధి పనులు**



**పెద్దకడబూరు, నవంబర్ 5, ప్రభాతవార్త:** సొంత గ్రామాల్లో పనులు లేక బతుకు భారమై పేద, మధ్యతరగతి ప్రజలు దూర ప్రాంతాలకు పొట్టకూటికోసం పిల్లా పాపలతో వలస వెళుతున్నారు. పెద్దకడబూరు మండలంలో గత వారం రోజుల నుండి వలసల జోరుతో గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. మండల పరిధిలోని చిన్నతుంబళం, పీకలబెట్ట, హులికనుమ, బాపులదొడ్డి, తారాపుర ం, రంగాపురం, పెద్దకడబూరు, హెచ్. మురవణి, కంబళదిన్నె, జాలవాడి తదితర గ్రామాల్లో ఉపాధికోసం తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు ఇళ్ళకు తాళాలు వేసి, మరికొంతమంది ఇళ్ళవద్ద వృద్దులను ఉంచి వలసబాట పట్టారు. సకాలంలో వర్షాలు రాక, పంటలు పండక నష్టపోయామని ఇలాంటి పరిస్థితుల్లో ఇళ్ళవద్ద ఉండి ఏమిచేస్తామని గత్యంతరంలేని పరిస్థితుల్లోనే వలస వెళుతున్నామని పలువురు కూలీలు వాపోయారు. గ్రామంలో ఉన్న ఉపాధి పనులను నమ్ముకుంటే తాము బ్రతకలేమని ఎప్పుడు పనులు పెడతారో చేసిన పనులకు డబ్బులు ఎప్పుడు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని తమ కుటుంబాలను పోషించుకునేందుకు వలస వెళ్ళడం తప్పడం లేదన్నారు. మండలంలోని గ్రామాల్లో ఉపాధి పనులు ఎక్కడా జరుగక పోవడంతో ఉపాధి పనులకు వెళ్ళేవారు కూడా వలస పోతున్నామని ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ బ్రతుకులు మారడం లేదని తమను ప్రభుత్వం ఆదుకోవాలని పలువురు కూలీలు కన్నీరు పెట్టుకున్నారు. దీపావళి తరువాత మండలంలో వలసలు మరింత పెరిగే అవకాశం ఉందని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈలోపు ఉపాధి పనులు ప్రారంభిస్తే కొంతవరకైనా వలసలు నివారించవచ్చని పలువురు కోరుతున్నారు. వలసలు నివారించవలసిన బాధ్యత పాలకులు, సంబంధిత అధికారులపై ఉందని సొంత గ్రామాల్లో ఉపాధి పనులు తక్షణమే కల్పించి వలసలు నివారించవలసిన అవసరం ఎంతైనాఉంది.

## 'ఓటరు నమోదు స్పెషల్ డ్రైవ్‌పై.. సిబ్బంది నిర్లక్ష్యం ..!

**- పోలింగ్ బూత్‌ల వద్దకు వెళ్లని బిఎల్‌ఒలు**
**- ఓటు నమోదు అన్‌లైన్‌లో చేసుకోవాలని అధికారుల సలహా**




**కొలిమిగుండ్ల, నవంబరు 5, ప్రభాతవార్త :** రాష్ట్ర ఎన్నికల కమీషన్‌తో పాటు జిల్లా ఉన్నతాధికారులు ఓటరు నమోదు, చేర్పులు, మార్పుల ప్రక్రియను పకడ్బంధీగా చేపట్టాలని ఆదేశాలు జారీ చేస్తున్నా కింది స్థాయి సిబ్బందిలో మాత్రం తమ నిర్లక్ష్యాన్ని ఏమాత్రం వీడడంలేదు. ఓటరు నమోదు కార్యక్రమంపై కొలిమిగుండ్ల మండలంలో అధికారులు, సిబ్బంది ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఓటర్లు విమర్శిస్తు న్నారు. నూతన ఓటరు నమోదు, చేర్పులు, మార్పులపై రెండు రోజుల పాటు (శని, ఆదివారాలు) స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉన్నతాధికారులు అధికారులు కొలిమిగుండ్ల మండలంలో సిబ్బంది ఏమాత్రం పాటించలేదు. ఆదివారం కొలిమిగుండ్ల, తుమ్మలపెంట గ్రామాల్లో మినహా, మండలంలోని అనేక గ్రామాల్లో బిఎల్‌ఒలు, రెవిన్యూ, పంచాయతీ అధికారులు పోలింగ్ బూత్‌ల వైపు కన్నెత్తి చూడలేదు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఓటరు నమోదు కార్యక్రమంపై నిర్లక్ష్యం వహించరాదని ఉన్నతాధికారులు మొత్తుకుంటున్నా కింది స్థాయి సిబ్బందిలో మాత్రం ఎటువంటి చలనం లేకపోవడం గమనార్హం. మండలంలోని కనకాద్రిపల్లె, ఇటిక్యాల, మీర్జాపురం తదితర అనేక గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలకు తాళాలు కూడా తీయలేదు. దీంతో ఓటు నమోదు, ఓటరు జాబితాలో అభ్యంతరాలపై దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన ప్రజలు వెనుదిరిగి వెళ్లి పోయారు. మరోవైపు నూతన ఓటు నమోదు కోసం రెవిన్యూ సిబ్బందికి దరఖాస్తులు ఇవ్వడానికి వెళితే అన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలంటూ ఉచిత సలహా ఇస్తూన్నారని పలువురు విమర్శిస్తున్నారు. ప్రభుత్వ వేతనాలు పొందుతూ విధులు నిర్వహించడంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

## శ్రీశైల మల్లన్న సన్నిదికి పోటేత్తిన భక్తజనం..!

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్05, ప్రభాతవార్త**
అష్టదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో ఆదివారంనాడు భక్తుల రద్దితో క్యూలైన్లన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులతో శ్రీగిరి క్షేత్రమంత జనసంధోహంతో నిండుకుంది. భకు లు పెద్ద సంఖ్యాలో శ్రీశైలంకు తరలివచ్చారు. ఈక్రమంలోనే శ్రీశైలం రహదారులన్ని వాహనాలతో కిక్కిరిసిపోయాయి. అదే విధంగా శ్రీశైలంకు చేరుకున్న భక్తులు ఎంతో భక్తి శ్రద్దలతో ముందుగా తమ మ్రొక్కులను తీర్చుకునేందుకు పాతళగంగలో పుణ్యస్నానాలు అచరించి తలనీలాలు సమర్పిస్తూ తదుపరి శ్రీస్వామి అమ్మవార్ల దర్శనం కోరకు క్యూలైన్ల వద్దకు చేరుకుంటున్నారు. కాగా మల్లన్న దర్శనబాగ్యం కోరకు భక్తుల సంఖ్యా పెరగడంతో ఆలయంలోని క్యూలైన్లన్ని నిండిపోయాయి. ఈక్రమంలోనే దర్శనబాగ్యం కోరకు వచ్చిన భక్తులకు దేవస్థానం అదికారులు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా ఏర్పాట్లను చేసారు. అదే విధంగా భకు ల ఏర్పాట్లపై దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అదికారుల నుండి ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుంది. కాగా భక్తుల రద్దితో పురవీదులన్ని సందడి చెస్తున్నాయి.



# హైకోర్టు ఆర్డర్స్ రెవెన్యూ అధికారులకు పట్టదా..!

**(తరువాయి)**
అయినా కూడా ఆస్పరి మండల తహశీల్దార్ ఖాతా నంబర్ 271లో సర్వేనంబర్ 235పైకి శశికళ కుమారులు మల్లికార్జునరెడ్డి పేరిట 6.58ఎకరాలు,లింగారెడ్డి పేరిట 6.59ఎకరాలు అలాగే సర్వేనంబర్ 317-13పైకి 7.37ఎకరాలు నాగరాజుగౌడ్ పేరిట ఎలాంటి నిబంధనలు పాటించకుండ పాస్ పుస్తకాలు ఇచ్చేశారు. కోర్టు దిక్కార చర్యలకు పాల్పడుతూ అక్రమంగా పట్టాదారు పాస్ బుక్ జారీ చేయడం దారుణమని భాదితులు ధమయంతి,కృష్ణవేణి,పుష్పావతి, పార్వతి,ఎర్రమ్మలు వాపోయారు. సదరు తహశీల్దార్ చర్యల నేపథ్యాన్ని త్వరలో న్యాయస్థానం ముందు ఉంచుతామని వారు తెలిపారు. తమ తండ్రికి సర్వేనంబరు 235,244-4ఎ,258-1ఎ,2ఎ,3ఎ అలాగే 277-1,278-1ఎ, 284-3, 292,293, 316-1,2ఎ, 317-13, 334, 339-2ఎపైకి మొత్తం 68ఎకరాలు భూమి ఉందని తెలిపారు. తండ్రి ఆస్తిలో కుమారులతో పాటు కూతురులకు కూడా సమాన వాటా ఉంటుందని న్యాయస్థానాలు గత ఎన్నో తీర్పుల్లో స్పష్టం చేశాయన్నారు. అలాంటిది ఏ మగ దిక్కులేని మా కుటుంబంలో ఏడుగురు అక్కాచెల్లెళ్లకు సమానంగా ఆస్తిని పంచుకోవాలనుకోవడంలో తప్పేముందన్నారు. శశికళ స్వార్థంతో అధికారులకు డబ్బు ఏరవేసి అక్రమంగా ఆస్తిని అన్యాక్రాంతం చేస్తుందని ఆమె అక్రమాలకు, దురాశకు కోర్టు సరైన సమయంలో సరైన జడ్జిమెంట్ ఇస్తుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. రీసర్వే సందర్భంగానైనా సంబంధిత రెవెన్యూ అధికారులు మా కుటుంబంలో తలెత్తిన ఆస్తి తగాదాను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో శశికళ మోసాలపై,అధికారుల అక్రమాలపై లోకాయుక్త,మానవ హక్కుల కమీషన్‌ను ఆశ్రయిస్తామని తెలిపారు.

## కరువుతో అల్లాడుతున్నా కనికరం లేదా..!

**(తరువాయి)** అయ్యిందనా న్నరు. ఖరీఫ్‌లో తీవ్రమైన వర్షాభావం వల్ల లక్షల ఎకరాల్లో వేరుశనగ,పత్తి,ఆముదం,కందితో పాటు అనేక రకాల పంటలు ఎండిపోయి ఏమాత్రం దిగుబడి లేక రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. వైసిపి ప్రభుత్వం రైతును ఆదుకుంటామని భరోసా ఇన్‌పుట్ సబ్సిడీ,రైతులకు ఇవ్వమని అనేక దఫాలుగా డిమాండ్ చేస్తున్న ముఖ్యమంత్రి మొద్దు నిద్ర వీడడం లేదని వారు మండిపడ్డారు. సిఎం తాడేపల్లి ప్యాలెస్‌లో ఉండి రైతుల గురించి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. రైతులను ఆదుకుంటామని భరోసా ఇవ్వకపోతే రైతు ద్రోహిగా మిగిలిపోతారని అన్నారు. రాష్ట్రంలో 470మండలాలకు గాను 103మండలాలు కరువు మండలాలుగా తీవ్రమైన కరువు 20మండలాల్లో ఉందని నివేదిక ఇవ్వడం చాలా హాస్యాస్పదమన్నారు. అందుకే వైసిపి ప్రభుత్వంలో రైతుల ఆత్మహత్యలు దేశంలోనే మొదటి సా లో ఉందన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వంలో రైతులకు ఇన్సూ రెన్స్,ఇన్‌పుట్ సబ్సిడీ,డ్రిప్ ఇరిగేషన్ వ్యవసాయ పనిముట్లు ఇవ్వడం జరిగిందన్నారు. సెప్టెంబరు 19న రూ.20కోట్లు ఖర్చుపెట్టి ముఖ్యమంత్రి 77చెరువులకు నీటిని విడుదల చేస్తామని బటన్ నొక్కి వెళ్లడం జరిగిందన్నారు. అయితే ఇక్కడ చెరువుల్లో మాత్రం చుక్క నీరు లేదన్నారు. అలాగే చెరువు కరకట్టల పేరుతో ఇసుక మద్యం భూకబ్జాలు చేసి కోట్ల రూపాయలను దోచుకున్నారన్నారు. నాయకులు దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు. రైతుల పత్తిపంటకు ఎకరాకు రూ.25వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను ప్రజలు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తెదేపా పార్టీ అధికారం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సాంబశివారెడ్డి,మురళీధర్‌రెడ్డి,డోన్ ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి,రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షులు వెంకటరాముడుచౌదరి, ఎస్‌టి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు రామునాయక్,బిసి సెల్‌మండల అధ్యక్షుడు మనోహర్ చౌదరి, తిమ్మయ్య చౌదరి,సంఘాల కృష్ణ,లక్ష్మణస్వామి,రవి,మల్లీ,సత్యప్రకాష్,ఈరమ్మతో పాటు ఆయా గ్రామాల టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి'కి కేరాఫ్‌గా.. డోన్..!

**(తరువాయి)** అనంతరం నగరవనాన్ని సందర్శించారు. అక్కడ చేపడుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించి పలు మార్పులు, చేర్పులకు ఆయన సూచనలను చేసారు. డోన్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి బుగ్గన సరికొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 2500కోట్ల రూపాయలతో డోన్ నియోజకవర్గ వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధిపై రూపొందించిన ప్రగతి రథం-బుగ్గన మార్గం'పేరుతో ఉన్న ప్రచార రథాన్ని బుగ్గన ప్రారంభించారు. 4ఏళ్లలో చేపట్టిన అభివద్ధిపై ఈ ప్రచార రథం విస్తృతమైన ప్రచారం ఎల్‌ఇసి స్క్రీన్‌ద్వారా ప్రదర్శించనున్నారు. కార్యక్రమంలో మీట్‌కార్పోరేషన్ స్టేట్ ఛైర్మన్ శ్రీరాములు, ఎంపిపి రేగటి రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ సప్తశైల రాజేష్, జడ్పీటిసి బద్దల రాజ్‌కుమార్, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ రామచంద్రుడు, వైకాపా ఆయా గ్రామాల నాయకులు మల్కాపురం క్రిష్ణారెడ్డి, రాజేశ్వరరెడ్డి, చనుగొండ్ల వెంకోబరావు, మల్కాపురం బద్దల నాగరాజు, కొత్తకోట్ల శ్రీనివాసులు, పోస్ట్ ప్రసాద్, దినేష్‌గౌడ్, ఆర్‌యి రాజవర్ధన్, బొబ్బల శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశ్వరూప మహాసభకు వేలాదిగా తరలిరండి

**వెల్దుర్తి,నవంబర్5,ప్రభాతవార్త :** మాదిగలు,ఉపకులాలు బాగుపడేందుకు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ సాధనకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందక్రిష్ణమాదిగ నాయకత్వంలో హైదరాబాద్‌లో ఈనెల 11న నిర్వహించనున్న విశ్వరూప మహాసభకు వేలాదిగా తరలిరావాలని మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నాయకంటి గిడ్డయ్య అన్నారు.మండలంలోని చెర్లకొత్తూరు,బోగోలు, బింగిదొడ్డి, గోవర్ధనగిరి, ఎస్.బోయినపల్లి,సూదేపల్లి గ్రామాలలో ఆదివారం ఆయన మండల నాయకులు,కార్యకర్తలతో కలిసి వెళ్లారు.అక్కడ దళిత సోదరులను కలిసి ఈ విశ్వరూప మహాసభ విజయవంతానికై. జనసమీకరణ, ప్రచారానికి సంబంధించి ప్రచారయాత్రతో మీ ముందుకు వచ్చామన్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నాయకంటి గిడ్డయ్య మాట్లాడుతూ వచ్చే శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ఎన్నో త్యాగాలు చేసిన మందక్రిష్ణ మాదిగ మనందరి బాగు కోసం కాళ్లలో రాడ్లు ఉన్న మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర చేపట్టారన్నారు.ఈ మహాసభకు భారతదేశ ప్రధాని నరేంద్రమోడి ముఖ్యఅతిథిగా వస్తున్నారని మన సత్తా ఏంటో చూపించాలంటే మనమంతా కలిసిమెలిసి ప్రతి ఇంటిలో ఒకరు చొప్పున హైదరాబాద్‌కు చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సభకు సంబంధించి పోస్టర్‌ను ఆయన జిల్లా,మండల నాయకులతో కలిసి విడుదల చేశారు.ఇందుకు సంబంధించిన కరపత్రాలను సైతం వారికి అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యం.బజారు,మోష,ఆర్.ప్రకాష్,కోళ్లఫారం సూరి,పి.బజారు. సౌలురాజు,కార్తీక్,ప్రవీణ్,డి.రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక విద్యుత్ ఆదాలత్‌ను వినియోగించుకోండి

**- విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్**

**వెల్దుర్తి,నవంబర్5,ప్రభాతవార్త :** ప్రత్యేక విద్యుత్ ఆదాలత్‌ను విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోవాలని వెల్దుర్తి మండల విద్యుత్ ఏఇ రాఘవేంద్రప్రసాద్ అన్నారు.ఈ సందర్బంగా ఏఇ మాట్లాడుతూ డోన్ పట్టణంలోని డివిజన్ కార్యాలయం ఆవరణలో ఈనెల 8న బుధవారం ఉదయం 11.30 నిమిషాల నుంచి మధ్యాహ్నం 1.30 నిమషాల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు.ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వరంలో ప్రత్యేక విద్యుత్ ఆదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక విద్యుత్ ఆదాలత్ అన్నారు.విద్యుత్ వినియోగదారులు ఈ ప్రత్యేక విద్యుత్ ఆదాలత్‌కు హాజరై సమస్యలను పరిష్కరించుకోవాలని ఏఇ సూచించారు.ఈ కార్యక్రమానికి ఏపిఎస్‌పిడిసిఎల్ కర్నూలు ఎస్‌ఈ యం.ఉమాపతి,డోన్ డివిజన్ ఈఈ జి .ప్రసాద్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరవుతున్నారన్నారు.వీరితో పాటు ఛైర్‌పర్సన్ శ్రీనివాస ఆంజనేయమూర్తి,ఆర్థికసభ్యులు రామమోహన్‌రావు,సాంకేతిక సభ్యులు అంజనీకుమార్,స్వతంత్ర్యసభ్యులు శ్రీమతి ఈశ్వరమ్మలు హాజరవుతున్నారన్నారు.

## 8న రాంపల్లికి ఎమ్మెల్యే రాక

**తుగ్గలి,నవంబరు 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రాంపల్లి గ్రామానికి ఈ నెల 8న బుధవారం నూతన సచివాలయ రైతుభరోసా కేంద్ర భవనాలను ఎమ్మెల్యే శ్రీదేవమ్మ చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సచివాలయ కన్వీనర్ హనుమంతులు తెలిపారు. కావున మండలంలోని వైసిపి నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,సచివాలయ కన్వీనర్లు,గృహ సారథులు హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని వారు కోరారు.

## మాలమల్లేశ్వరుడికి విశేష పూజలు

**హొళగుంద,నవంబరు 5,ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాలమల్లేశ్వర స్వామికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఆదివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు జయమల్లప్ప స్వామి,మల్లికార్జున స్వామిలు మాలమల్లేశ్వర స్వామికి అభిషేకం,బిల్వార్చన,బండారు అర్చన,అమ్మవారికి కుంకుమార్చన,మహా మంగళారతినిచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మహిళలు ప్రతి మెట్టుకు బండారు,కుంకుమ అంటిస్తూ గిరిపైకి ఎక్కారు. విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన వసతి కల్పించారు. మహిళలు,భక్తులతో దేవరగట్టు ప్రాంగణం కిటకిటలాడింది. ఈ పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొనడంతో దేవరగట్టు ప్రాంతం కిటకిటలాడింది.

## నేడు ఇస్విలో గడప గడపకు మనప్రభుత్వం

**ఆదోని రూరల్,నవంబరు 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇస్వి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ గీతావాణి తెలిపారు. గడప గడప కార్యక్రమానికి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి హాజరవుతారని ఆమె తెలిపారు. కావున అధికారులు,వాలంటరీలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## కర్నూల్ హార్ట్ ఫౌండేషన్ కిడ్నీపై అవగాహన సదస్సు

**కర్నూలు అర్బన్, నవంబరు 5,.ప్రభాతవార్త:**



కర్నూలు ఏ క్యాంపు నందు కర్నూల్ హార్ట్ ఫౌండేషన్‌లో డా.పి. చంద్రశేఖర్ కార్డియాలజిస్టు అధ్వర్యంలో కిడ్నీసమస్యపై అవగాహన సదసు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నెఫ్రాలజిస్టు డా.వై సాయివాణి ఎండి డిఎం మాట్లాడుతూ కిడ్నీలో జరుగుతున్నటువంటి పరిణామాలు కిడ్నీలపై పడుతున్న పరిణామాల్ని వివరించారు. తీసుకునే ఆహారం చాల ప్రాముఖ్యమైందని దానివల్ల కిడ్నీలపై వత్తిడి పెరగకుండా తెలికైన ఆహారం తీసుకోవడం వలన మనిషి ఆరోగ్యంగా ఉంటారని ఏదైనా సమస్యల వచ్చినప్పుడు హాస్పటల్ వెళ్లి పరిక్షలు చేయించుకుంటేనే కిడ్నీలో రాళ్లు ఉన్న అవి ఎంతవరకు డ్యామేజ్ అయ్యాయి. అని క్షుణ్ణంగా తెలుసుకోవడానికి జరుగుతుందని ఈవిషయం తెలియక చాలమంది ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తారని అంతేకాకుండా జీవితాంతం మందులు వాడడం వల్ల కిడ్నీలు పనిచేయకపోవడం కూడ జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరు ఆరోగ్యం గురించి ఆసుపత్రికి వెళ్లి డాక్టర్‌తో సంప్రదించి జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా తెలిపారు. అంతకు ముందు డాక్టర్లు మాట్లాడుతూ మన శరీరంలో గుండెనొప్పి వచ్చినా తెలుస్తుందని తలకు సంబంధించిన సమస్య వచ్చినా చెప్పవచ్చని ఒక కిడ్నీ సమస్యను పరిష్కరించితే తప్పా విషయం చెప్పలేని సందర్భం ఉంది కాబ్బటి ఈవిషయాన్ని గమనించాల్సిగా తెలిపారు. అనంతరం డాక్టర్ వై సాయి వాణికి శాలువతో పూలదండ కప్పి సన్మానం చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి డా. పి చంద్రశేఖర్ కార్డియాలజిస్టు డా.రవీంధ్రబాబు, డా.భవానీ ప్రసాద్, లక్ష్మణ ద్వామా పిడి తదితరులు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం

**నంద్యాల, నవంబరు 05, ప్రభాతవార్త:** ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు నంద్యాల జిల్లా కలెక్టరేట్‌లోని వైఎస్ఆర్ సెంటినరీ హాలులో సోమవారం జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డా.మనజీర్ జిలాని సమూన్ తెలిపారు. సోమవారం ఉదయం 9.30గంటల నుండి ప్రారంభమయ్యే ఈకార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజలు తమ ఫిర్యాదులను జిల్లా కేంద్రంతోపాటు మండల, నియోజకవర్గ, డివిజను స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమంలో కూడా అందజేయవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ఘనంగా ఏపిడబ్ల్యుజేఎఫ్ 16వ వార్షికోత్సవం..

**- జర్నలిస్టులకు ఇళ్ల స్థలంతో పాటు ఇల్లు కట్టిస్తాం : నగర మేయర్ బివై రామయ్య**

**- ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి పాలాభిషేకం**

**కర్నూలు రూరల్,నవంబరు 5,ప్రభాతవార్త :**



రాష్ట్రంలో జర్నలిస్టుల కలలు సహకారం అవుతున్నాయని ఏళ్లనాటి కోరిక నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని కర్నూలు నగర మేయర్ బివై రామయ్య అన్నారు. ఆదివారం ఏపిడబ్ల్యుజేఎఫ్ 16వ వార్షికోత్సవం సందర్బంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమాచార కార్యాలయంలో కేక్ కటింగ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బివై రామయ్య హాజరయ్యారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాన్ని ఇవ్వాలని కేబినెట్‌లో తీర్మానించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ ఏపిడబ్ల్యుజేఎఫ్ ఆద్వర్యంలో నగర మేయర్ రామయ్య,ఏపిడబ్ల్యుజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి,జిల్లా కార్యదర్శి బి గోరంట్లప్ప,ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి హుస్సేన్,జిల్లా అధ్యక్షులు సుబ్రమణ్యంలు కేక్‌కటింగ్ నిర్వహించి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపిడబ్ల్యుజేఎఫ్ జర్నలిస్టుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సంక్షేమం కోసం అండగా నిలిచిందన్నారు. జర్నలిస్టులను వారి సేవలను గుర్తించి సొంతింటి కలను సాకారం చేయడం కోసం రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు 3సెంట్ల స్థలాన్ని కేటాయిస్తూ కేబినెట్‌లో నిర్ణయించడం గొప్ప శుభపరిణామం అన్నారు. అలాగే జర్నలిస్టులకు 3సెంట్ల స్థలంలో ఇంటిని కూడా నిర్మాణం చేసేలా సిఎం చర్యలు తీసుకుంటారని సంక్రాంతి కానుకగా జర్నలిస్టులకు అందిస్తారని మేయర్ బివై రామయ్య తెలిపారు. త్వరలోనే ఇంటిస్థలాల ప్రక్రియ మొదలుపెట్టి ఇంటిస్థలాన్ని అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యుజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బసప్ప,నగర అధ్యక్ష, కార్యదర్శులు శివకుమార్,నాగేంద్ర,సీనియర్ జర్నలిస్టులు ప్రజాశక్తి ఎడిషన్ ఇంచార్జ్ పానుగంటి చంద్రయ్య,ఎన్‌టివి చంద్రశేఖర్,సాక్షి టివి లోకేష్,ఫోటో గ్రాఫర్ జిల్లా నాయకులు వద్దే శ్రీనివాసులు,డి చంద్రమోహన్,యూసఫ్‌ఖాన్, ఏపిడబ్ల్యు య్జేఎఫ్ నగర ఉపాధ్యక్షులు విద్యాసాగర్,రమేష్,సహాయ కార్యదర్శులు సునీల్‌కుమార్,శ్రీరాములు,సాక్షి శివ,జమ్మన్న, కుమార్,అనిల్, ఫోటో గ్రాఫర్స్ నాయకులు కుమార్,సుధాకర్,ఆంజనేయులు,రాము,శేఖర్, మధు, పక్కీరప్ప తదితరులున్నారు.

## వలసబండి కదిలింది

**ఆదోని రూరల్,నవంబరు 5,ప్రభాతవార్త**

రాష్ట్రంలో వర్షాలు సకాలంలో కురువకపోవడంతో ప్రజలకు పనులు లేక ఉపాధి కోసం గ్రామాలను వదిలి నగరాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కపటి గ్రామంలో ఉపాధి పనుల కోసం ఆదివారం వలస బండి కదిలింది. దాదాపు 30కుటుంబాలు ఉపాధి కోసం పొరుగు రాష్ట్రం తెలంగాణ రాష్ట్రంలో ఉపాధి కోసం వలసబండి కదిలింది. ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజలకు ప్రభుత్వం ఉపాధి కల్పించడంలో విఫలం చెందడం వల్లే ప్రజలు స్వగ్రామాలను వదిలి ఉపాధి పనుల కోసం పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రజా సంఘాల నాయకులు మండిపడుతున్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో ఏపీస్టేట్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ పూజలు



**మహానంది, నవంబరు 5,.ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం ఏపీస్టేట్ ఫైనాన్స్ కమిటీ చైర్మన్ రత్నకుమారి కుటుంబ సమేతంగా వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన వారికి ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శంచుకొని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల అశీర్వచనం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈకార్యక్రమంలో వేదపండితులు శాంతారామ్ భట్, జనార్ధన్‌శర్మ, రాఘవశర్మ, ఆలయ ఇన్‌స్పెక్టరు నాగభూషణం తదితరులున్నారు.

## ఓటరు జాబితా పగడ్బందీగా సిద్ధంచేయాలి

**- పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్ఓ**

**పెద్దకడబూరు,నవంబర్ 5,ప్రభాతవార్త:** ఎన్నికలు సమీపిస్తుండడంతో రెవిన్యూ అధికారులు ఓటరు జాబితా.పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లపై దృష్టి సారించారు.పోలింగ్ బూత్‌లు,ఓటరు జాబితాపై స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా ఆదివారం మండల పరిధిలోని కంబదహాళు,కంబళదిన్నె,జాలవాడి గ్రామాల్లో ఆర్ఓ రమ తహశిల్దార్ వీరేంద్రగౌడ్‌తో కలిసి పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కల్పిస్తున్న సౌకర్యాలపై రెవిన్యూ అధికారలతో చర్చించారు.ఓటు వేసేందుకు ఇబ్బంది లేకుండా ఇప్పటినుండే ఏర్పాట్లు చేసుకోవాలని ఆర్ఓ కోరారు.అలాగే ఓటరు జావితాను పగడ్బందీగా సిద్ధం చేయాలని ఓటరు జాబితాలో తప్పులు ఉంటే సంబంధిత అధికారులే బాధ్యత తీసుకోవాల్స ఉంటుంది కాబట్టి తప్పులు లేకుండా ఓటర్ల తుదిజాబితా సిద్ధం చేయాలని కోరారు.వీరివెంట ఆర్ఐ మహేష్, బిఎల్ఓలు,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి పర్యటనను విజయవంతం చేయండి

**బనగానపల్లె, నవంబర్5,ప్రభాతవార్త:**



వచ్చేవారంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నంద్యాల జిల్లా బనగానపల్లె పర్యటన సందర్బంగా ఆదివారం నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షురాలు డాక్టర్ బైరెడ్డి శబరి బనగానపల్లె పట్టణంలోని స్థానిక బి.వి.సుబ్బారెడ్డి ఫంక్షన్‌హాల్‌ను సందర్శించి అక్కడ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఇటీవలే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలుగా పురందేశ్వరి నియాకమైన విషయం విధితమే.అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల పర్యటనలో భాగంగా వచ్చే గురువారం బివిసుబ్బారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో జరగబోయే సభకు సంబంధించి వివిధ బాధ్యతలను రాష్ట్ర మరియు జిల్లా మండల నాయకులకు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల అధ్యక్షులు యాదగిరి,జిల్లా ప్రధాన కార్యదర్శి శివకృష్ణ యాదవ్,బీజేపీ జిల్లా స్పోక్‌పర్సన్ కొట్టె చెన్నయ్య,బీజేపీ రాష్ట్ర నాయకులు బి.వి.సుబ్బారెడ్డి,సయ్యద్ జావీద్,ఓబీసీ మోర్చ రాష్ట్ర కోట్రెజరర్ మందుల సీతారామయ్య, మైనార్టీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చాందిని,జిల్లా కార్యదర్శులు శిల్ప, శ్రీజ్యోతి, బన్నియాదవ్,ఓబీసీ మోర్చ జిల్లా అధ్యక్షులు బోయ బాలకృష్ణ,ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోడి అశోక్‌కుమార్,ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బాలవెంకటేశ్వర్లు,కిసాన్‌మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు శివ రామిరెడ్డి,యువమోర్చ జిల్లా నాయకులు విష్ణు,కంబయ్య,బీజేపీ మండల నాయకులు శ్రీరాములు,శివరామిరెడ్డి,నందవరం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రవ్వలకొండ పై భక్తులకు అన్నదాన వితరణ

**బనగానపల్లె, నవంబర్5,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని శ్రీ వీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి సేవట్రస్ట్ వ్యవస్థాపకులు,బనగానపల్లె మండల మాజీ మండల అధ్య క్షులు క్రీ.శే.కాటసాని శివారెడ్డి 5వ వర్ధంతి వేడుకలు ఆదివారం రవ్వలకొండ బ్రహ్మంగారి గుహల వద్ద ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సేవట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన సత్రంలో భక్తులకు,అయ్యప్పస్వాములకు అన్నదాన వితరణ గావించారు.ఈ సందర్భంగా క్రీ.శే.కాటసాని శివారెడ్డి సతీమణి కాటసాని మద్దిలేటమ్మ, కాటసాని పార్వతమ్మలు మాట్లాడుతూ రవ్వలకొండ పై శ్రీ వీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దగ్గర నిత్యం అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నయన్నారు.కొన్ని సంవత్సరాల నుంచి క్రీ.శే.లు కాటసాని శివారెడ్డి ఆధ్వర్యంలో సేవట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని వీరబ్రహ్మేంద్రస్వామిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు,యాత్రికులకు నిత్యం అన్నదాన కార్యక్రమం జరుపుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని వారన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు,ఎస్.వి.నాగరాజువర్మ,రాయల్ సుబ్బరాయుడు,రాజారెడ్డి,టి.వెంకట్రామిరెడ్డి,లింగంబోడు శివ,ఆలయ పూజారి శ్రీనివాసాచార్యులు తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చల్లా కుటుంబం పై విమర్శలు చేస్తే సహించను

**అవుకు,నవంబర్5,ప్రభాతవార్త:**



చల్లా కుటుంబం పై విమర్శలు చేస్తే సహించమని అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి హెచ్చరించారు.ఆదివారం చల్లా పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు ఉన్న చల్లా కుటుంబం పై విమర్శలు తగవని ఆయన అన్నారు.సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా అన్న స్వర్గీయ చల్లా రామకృష్ణారెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించారని ఆయన మరణానంతరం ఆయన కుమారుడు,యువ నాయకుడు చల్లా భగీరథరెడ్డికి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి ఆశీర్వదించారని ఇంతగా ఆదరించి అభిమానించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చల్లా కుటుంబం రుణపడి ఉంటుందని ఆయన తెలియజేశారు.ఇటీవల సోషల్‌మీడియాలో యువ నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరియు కాటసాని కుటుంబాల మధ్య చల్లా కుటుంబానికి విభేధాలు కలిగించేలా మాట్లాడుతున్నారని ఆయన తెలియజేశారు.పార్టీలో ఉంటూ చల్లా,కాటసాని కుటుంబాల మధ్య విభేధాలు సృష్టిస్తున్నారని ఆయన తెలియజేశారు.ఒకరి పంచానా చేరి వారి పతనం కోరే నైజం వారికి ఉందని ఆయన తెలియజేశారు.మా అన్న స్వర్గీయ చల్లా రామకృష్ణారెడ్డి పేరు ప్రస్తావించకుంటే వారికి అస్థిత్వంలేదని కేవలం కీర్తి కోసం సోషల్‌మీడియాను అడ్డంపెట్టుకుని పార్టీకి నష్టం కలిగేలా ప్రవర్తిస్తున్నారని అలాంటివారు పార్టీలో ఉండాలో లేదో పార్టీ నాయకులు ఆలోచించాలని ఆయన తెలియజేశారు.చల్లా రామకృష్ణారెడ్డిని గత 40 సంవత్సరాలుగా పై గ్రామాలైన ఉప్పలపాడు, జునుంతల,కొండనాయునిపల్లె మరియు ప్యాపిలిలోని కొన్ని గ్రామాలు ఆదరిస్తున్నాయని అలాగే చల్లా సూర్యప్రకాష్‌రెడ్డిని ఈ గ్రామాలు ఆదరిస్తున్నాయని తెలియజేశారు.చల్లా కుటుంబం పై విమర్శలు తగవని అవుకు ఎంపిపి చల్లా రాజశేఖర్‌రెడ్డి(ఉప్పలపాడు ఎంపిటిసి) తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జునుంతల సర్పంచ్ భూపాల్‌రెడ్డి,కొండమనాయునిపల్లె సర్పంచ్ కోనేటి సుబ్బమ్మ,ఉప్పలపాడు సర్పంచ్ వెంకటేశ్వర్లు,జునుంతల ఎంపిటిసి సోమ్లనాయక్‌లు పాల్గొన్నారు.

## పోస్టల్ ఉద్యోగి మృతి

**- నివాళులర్పించి పలువురు ప్రముఖులు**

**బేతంచెర్ల,నవంబర్5,ప్రభాతవార్త:** స్థానిక పోస్టాఫీస్ నందు ప్యాకర్‌గా పనిచేస్తూ మృతి చెందిన జోల్లు బాలయ్య భౌతికకాయానికి ఆదివారం పోస్టల్ సిబ్బందితోపాటు పలువురు పట్టణ ప్రముఖులు పూలమాలలువేసి నివాళులర్పించారు.చాలా సంవత్సరాలపాటు బేతంచెర్ల పోస్టాఫీస్‌లో విధులు నిర్వహించిన బాలయ్య అందరికి మంచి సేవలు అందించారని మాజీ పోస్ట్‌మాస్టర్ గిరిధర్‌రావు,పోస్ట్‌మాస్టర్ నరసింహులు,సీపీఎం శ్రీనివాసులు,వెంకటేశ్వర్లు,రంగమ్మ,కృష్ణారెడిలు అన్నారు.అలాగే టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్షావలి చౌదరి బాలయ్య ప్రతిఒక్కరికి అందుబాటులో ఉండి సేవలు అందించారని అకాల మరణం జీర్ణించుకోలేనిదన్నారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## అంగన్‌వాడీ ఆయా మృతి

**- కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిపి**

**బేతంచెర్ల,నవంబర్5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోరుమానుకొండతండాకు చెందిన అంగన్‌వాడీ ఆయా దేవికిబాయి(58) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది.సమాచారం అందుకున్న ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,గోరుమానుకొండ సర్పంచ్ కోడె వెంకటేశ్వర్లు,వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డిలు దేవికిబాయి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.ఆమె భర్త హేమ్లా నాయక్‌కు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది.

## రిజర్వేషన్ నియోజకవర్గాలలో టికెట్ కేటాయింపులు సమన్వయం చేయండి

**: కులాలతో రాజకీయం చేస్తే సహించం : రాష్ట్ర అధ్యక్షులు ఎనముల రాజ్‌కుమార్**



**ఆత్మకూరు నవంబర్5,ప్రభాతవార్త:** రాబోయే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం, వైసిపి, జనసేన, కాంగ్రెస్, బిజెపి పార్టీలతో పాటు ఇతర ప్రజా సంఘాల పార్టీలు కూడా రాజకీయంగా ఆయా పార్టీ అదినేతల ఆదేశాల మేరకు సీట్లు కేటాయింపు కొనసాగించడం అందరికి తెలిసిందే. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఎస్సీ రిజర్వేషన్ ఉన్న నియోజకవర్గాలలో రెండు దళిత సామాజిక వర్గాలలో జాతి కోసం పనిచేసే వారికి టికెట్ కేటాయించాలంటూ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు ఎనముల రాజ్‌కుమార్ ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోడుమూరు, నందికొట్కూరు నియోజకవర్గాలలో ఎస్సీ రిజర్వేషన్ కావడంతో దళిత జాతులు అయిన రెండింటిలో ఒక సీటు మాలకు, మరో సీటు మాదిగలకు కేటాయిస్తు నేతలు సమన్వయం చేయాలని డిమాండ్ చేశారు. రాజకీయాల స్వార్దం కోసం కులల మధ్య చిచ్చు పెడితే ఆ పార్టీని మాలల వచ్చే ఎన్నికలో ఓటమి చెందే విదంగా కుల సంఘాలు పనిచేస్తాయని అధికార ప్రతిపక్ష పార్టీల నేతలకు తెలియజేశారు. ఒకవేళ రెండు ఒకే సామాజిక వర్గానికి టికెట్లు కేటాయిస్తే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ కులాలను కలుపుకోని నియోజకవర్గాలలో ఇండిపెండెంట్‌గా పోటీ చేసి గెలిపించే సత్తా ఉందని అధికార, ప్రతిపక్ష నేతలకు ఘాట్‌గా హెచ్చరించారు. రెండు కులాలు సమన్వయంగా అన్నదమ్ములల కలిసి మెలసి ఉన్న రాష్ట్రంలో రాజకీయ లబ్దికోసం అని తెలసిన పెద్దలే ఎస్సీ వర్గాలకు చెందిన నాలుగు విభాగాలుగా చీల్చి రెండు వర్గాల మద్య చిచ్చు పెట్టే విదంగా ప్రయత్నించడం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది జాతి కోసం పనిచేసే నాయకులు ఉన్నప్పటికి మరో వైపు అధికార ప్రతిపక్ష పార్టీలకు తమ సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తూ కులా సంఘాలలో ముందుకు వెళ్తూన్నారని తెలిపారు. అవకాశం ఉన్నప్పుడు రిజర్వేషన్ కోటలో మాలలకు మరో సారి అవకాశం కల్పిస్తే నందికొట్కూరు నియోజకవర్గం నుంచి ఎంఎల్ఏ బరిలో నిలిచేందుకు మాలమహనాడు రాష్ట్ర అధ్యక్షులు ఎనముల రాజుకుమార్ ముందుటానని తెలియజేశారు. ఏ పార్టీ అయితే తమకు అవకాశం కల్పిస్తాదో ఆ పార్టీ స్థాయి నేతలకు పనిచేసే విదంగా రాష్ట్ర వ్యాప్తంగా తమ వంతు సహాయ సహాకరాలు అందిస్తూ రాబోయో ఎన్నికలకు పార్టీ ఆదినేతలను గెలిపించుకునే విదంగా ముందుకు వెళ్తామన్నారు.

## సిఎస్ఐ చర్చి ఫాదర్‌ను పరామార్శించిన మాజీ ఎంఎల్ఏ బుడ్డా



**ఆత్మకూరు నవంబర్5,ప్రభాతవార్త:** గత వారం రోజుల క్రితం పట్టణంలోని ఇందిరానగర్ సిఎస్ఐ చర్చి ఫాదర్‌గా పనిచేస్తున్న రేవరేన్ ఐజక్ బాబుకు ఆకస్మికంగా గుండె పోటుతో అవస్థకు గురైన విషయాని తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మాజీ ఎంఎల్ఏ బుడ్డారాజశేఖరరెడ్డి ఆదివారం పట్టణంలోని ఐజక్ బాబు నివాసంలో పరామార్శించారు. ఈ సందర్బంగా మాజీ ఎంఎల్ఏ మాట్లాడుతూ చర్చిల ఫాదర్‌ల ఆరోగ్య జాగ్రత్తలపై నేను అండగా ఉంటానని భరోసా కల్పించారు. మెరుగైన వైద్యం కోసం తమ వంతు సహాయం అందించేందుకు ముందుటానని తెలియజేశారు. మరో వారం రోజులో ఐజక్‌బాబు హైద్రబాద్‌లో గుండెకు సంబందించిన ఆరోగ్య జాగ్రత్తలకు వైద్యాధికారులను సంప్రదించాల్సి ఉంది. అయితే మెరుగైన వైద్యసదుపాయాలు కల్పించే విదంగా నేను అండగా ఉంటానని ఐజక్‌బాబుకు మనోధైర్యం కల్పించారు. అత్యావసర పరిస్థితులో నాకు సమాచారం అందిస్తే వెంటనే తమకు కావాల్సిన సదుపాయాలు కల్పించే విదంగా ముందుకు వెళ్తామన్నారు. ఈయన వెంటా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు వేణు, ఆర్యవైశ్య నాయకులు కొప్పరపు రవిప్రసాద్, తెలుగు విభాగం యువ నాయకులు సతీష్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, సంఘ పెద్దలు సత్యరాజు, త్యాగరాజు, శీలాసు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## లారీ చోరీ.. కేసు నమోదు

**బేతంచెర్ల,నవంబర్5,ప్రభాతవార్త:** పట్టణానికి చెందిన తెల్లమేకల మద్దిలేటి అనే వ్యక్తి లారీ చోరీకి గురైందని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ ఆదివారం తెలిపారు.వివరాల మేరకు పట్టణంలోని గోడౌన్ వద్ద ఏపీ21టీబీ 3515 నంబర్ గల లారీ ఆపి ఉండగా గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకొనిపోయారని దాని విలువ దాదాపు రూ.20లక్షల ఉంటుందని బాధితుడు ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ధరలేక కొత్తి మీర రైతు విలవిల

**- మేకలకు మేతగా వదిలిన వైనం**

**- ఒకటిన్నర ఎకారాలో సాగు రూ.50వేలు పెట్టుబడి**

**గోనెగండ్ల నవంబరు 5 ప్రభాతవార్త :** కొత్తి మీర పంటకు ధరలేక రైతులు విలవిలలాడుతున్నారు.గోనెగండ్ల మండలంలో దాదాపు 500 ఎకరాల్లో కొత్తి మీర పంటను రైతులు సాగు చేశారు.ప్రస్తుతం మార్కెట్ లేక పోవడంతో వ్యాపారులు సైతం పంట కొనేందుకు ము ందుకు రావడం లేదు.దీంతో రైతులు చేసేదిలేక మేకలకు పంటను మేతగా వదులుతున్నారు.గోనెగండ్లలోని రాముడు అనే రైతు ఒకటిన్నర ఎకరాలులో కొత్తిమీర సాగు చేశారు.రూ.50వేలు పెట్టుబడి పెట్టి కొత్తి మీర పంటను సాగు చేశాడు.పంట చేతికి అందే సమయానికి కొత్తి మీరకు ధర పూర్తిగా పడిపోయింది.ఒక కొత్తి మీర మడి రూ.80 మించి పలకడం లేదు.కొత్తిమీర కొనే వ్యాపారులు పంటను కొంటానని చెప్పి పంటకొనుకునేందుకు రావడం లేదు.కొత్తి మీరను కొయిస్తే కూలీలు కూడా గిట్టుబాటు ధర లేక చేసేది లేక మరో రైతు నబిరసూల్ మేకలకు మేతగా వదిలాడు,కౌలుకు తీసుకొని పెట్టుబడి పెట్టిన డబ్బులు నష్టపోవాల్సి వచ్చిందని రాయుడు ఆవేదన వ్యక్తం చేశాడు.



## చౌడేశ్వరీదేవి ఆలయ కమిటీ అధ్యక్షులుగా చింతా రామకృష్ణ



**నందికొట్కూరు,నవంబర్ 5,ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీశ్రీశ్రీ చౌడేశ్వరీదేవి అమ్మవారి ఆలయ అభివృద్ధి కమిటికి నూతన అధ్యక్షునిగా చింతా రామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. పాత కమిటీ పదవి కాలం ముగియడంతో ఆదివారం జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో నూతన అధ్యక్షుని ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా చింతా రామకృష్ణ మాట్లాడుతు త్వరలోనే పాలక సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని, నూతన కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారి ఆశిస్సులతో అందరి సహాయ సహాకారాల ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కులపెద్దలు, పాత కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణకై, కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకై విద్యాసంస్థల బంద్



**దేవనకొండ,నవంబరు 5,ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు పరిరక్షణకై,కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకై ఈ నెల 8న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కారుమంచి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వామపక్ష,యువజన సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 8న జరిగే విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి రామాంజి, అధ్యక్షుడు రవికుమార్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగన్న,మండల నాయకులు రామాంజి,భాషా,సురేంద్ర,మల్లి,వీరాంజి,శ్రీను,అక్బర్,నరేష్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## సజ్జల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పట్ల చిల్లర మాటలు మానుకోవాలి



**హొళగుంద,నవంబరు 5,ప్రభాతవార్త :** ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ పట్ల చిల్లర రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఎం అమానుల్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రామకృష్ణారెడ్డి మొన్న విలేకర్ల సమావేశంలో అమాయకుడైన జగన్‌మోహన్‌రెడ్డిపై సోనియాగాంధీ అక్రమ కేసులు పెట్టిందనడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ ధనం దుర్వినియోగం చేస్తున్నారని జగన్‌పై ప్రైవేటు కంప్లైంట్ వేశారని దానిపై సిబిఐ ఈడి దర్యాప్తు చేసి కొన్ని వందల కోట్లు జగన్ ఆస్తులు అటాచ్ చేసిన మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. సిబిఐ ఈడి కేసులు 31 జగన్‌పై ఉన్నాయని గుర్తు చేశారు. ఈ పదేళ్లలో సోనియాగాంధీ అధికారానికి దూరంగా ఉన్నారన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి సోనియాగాంధీపై అవాకులు చివాకులు పెడితే ఊరుకునేది లేదని కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## 11న జరిగే హలో మాదిగ చలో హైదరాబాద్ మహాసభకు లక్షలాదిగా తరలిరండి



**ఆలూరు,నవంబరు 5,ప్రభాతవార్త :** ఈ నెల 11న జరిగే హలో మాదిగ-చలో హైదరాబాద్ విశ్వరూప మహాసభకు లక్షలాదిగా తరలిరావాలని ఆంధ్రప్రదేశ్ మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకె విశ్వనాథ్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణం నందు ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ముత్యాల గాదిలింగ మాదిగ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకె విశ్వనాథ్ మాదిగ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రచారం చేసిమాదిగ అనుబంధం,ఉప కులాల నాయకులు,కార్యకర్తలు,ప్రజలను పెద్దఎత్తున సమీకరించి లక్షలాది మందిని హైదరాబాద్ విశ్వరూప మహాసభకు తరలించి మన జాతి ఐక్యతను,శక్తిని,ఆశయాన్ని సాధించుకోవడానికి హైదరాబాద్‌కు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ రెడ్డిపోగు భాస్కర్ మాదిగ,నాయకులు రాజశేఖర్ మాదిగ,హాలహర్వి నాయకులు గంగాధర్ మాదిగ,ఎస్ మల్లయ్య మాదిగ,స్థానిక నాయకులు,కార్యకర్తలు,మహిళలు పాల్గొన్నారు.

## సువార్త సేవతోనే ఆధ్యాత్మికశక్తి బలోపేతం



**ఆదోనిలీగల్, నవంబర్05, ప్రభాతవార్త;** ప్రపంచమానవాళి మనుగడ కోసం క్రీస్తు సువార్త పరిచర్య ఎంతో అవసరమని కర్నూలు కతోలిక గురువు రెవరెండ్ ఫాదర్ గుండ్రెడ్డి ఇన్నారెడ్డి, ఆదోని బాలయేసు చర్చి విచారణ గురువు రెవరెండ్ కోలా విజయరాజులు అన్నారు. ఆదివారం మండిగిరి బాలయేసు దేవాలయంలో ప్రపంచ కతోలిక పీఠాధిపతి పోప్ ప్రాంచీస్ ఆదేశాల మేరకు ఘనంగా వేదవ్యాపక ఆదివారంపు పండగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథి ఫాదర్ గుండ్రెడ్డి ఇన్నారెడ్డి మాట్లాడుతూ సువార్త బోధకులు సేవార్థమై ప్రతిఒక్కరూ దయార్థ హృదయంతో ముందుకు రావాలన్నారు. చర్చిలో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. ఆధ్యాత్మిక శక్తితోనే సర్వం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కన్యస్త్రీలు, కతోలిక క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా మొక్కజొన్న కొతలు

**పగిడ్యాల, నవంబరు 5,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వివిధగ్రామాల్లో ఖరీఫ్ సీజన్‌లో ఎక్కువశాతం మొక్కజొన్న 6170ఎకరాలలో సాగుచేశారు.పంట చేతికి రావడంతో మొక్కజొన్న కోతలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పొలంపనులలో రైతులు బిజీబిజీఅయ్యారు.దీంతో కోతమిషన్‌లకు గిరాకి బాగాపెరిగిపోయింది. ఒక ఎకరా కోత కోయడానికి రూ. 2000లు చొప్పున చెల్లించవలసివస్తుందనీ రైతులు తెలిపారు. కోత మిషన్లురావడంతో వల్ల గంటలలోపు పంట ఇంటికి చేరుతుందనీ, లేనిచో కూలీలకోసం కొన్నిరోజులు వారికోసం వేచివుండటంతోపాటు కోసిన అనంతరం పంటనూర్పిడికోసం ఎండిన అనంతం పంటనూర్పిడిచేసేవారమనీ, ఇప్పుడు గంటలలోపు కోతమిషన్ ద్వారా పంట గంటలలో ఇంటికి చేరుతుంది, ఎండబెట్టిన అనంతరం పంటను వ్యాపారస్తులు అమ్మివేస్తున్నామనీ, మొక్కజొన్న పంట మిషన్‌ద్వారా కోసిన వెంటనే వ్యాపారస్తులకు అమ్మివేస్తున్నారు కొంతమంది రైతులు తెలిపారు. కోత మిషన్లురావడంతో వ్యవసాయ కూలీలపై ఎక్కుఅధారపడే అవకాశం రైతులకు చాలా తగ్గిపోయిందనీ పలువురు తెలిపారు. కోత మిషన్ డ్రైవర్‌ను రోజుకు ఎన్ని ఎకరాలు కోతకోయవచ్చునీ అడుగగా సీజన్‌లో 20ఎకరాలు కోయవచ్చునీ, అన్ని ఖర్చులు పోను రోజుకు 20000లు అదాయం వస్తుందనీ తెలిపారు.

## ఉచిత కంటి ఆపరేషన్ల వైద్యశిబిరానికి విశేష స్పందన



**ఆదోనిలీగల్, నవంబర్05, ప్రభాతవార్త;** జిల్లా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శాంతిరామ్ ఆస్పత్రి, ఆరోగ్యశ్రీ సౌజన్యంతో ఆదివారం బార్‌పేట పోస్టు ఆఫీసు వద్ద ఉర్దూ ఘర్ నందు చేపట్టిన ఉచిత కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించిందని ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, ఎన్ఆర్ఐ నగేష్‌కాకుబాళ్ తెలిపారు. మొత్తం 300 మంది రోగులు హాజరై కంటి పరీక్షలు చేయించుకున్నారన్నారు. ఇందులో 83 మంది కంటి ఆపరేషన్‌లకు ఎంపిక చేసి నంద్యాల శాంతిరామ్ ఆస్పత్రికి వెళ్లారని, డాక్టర్ల సలహ్ మేరకు అవసరమైన వారికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు చెప్పారు. ముందుగా ఆర్యవైశ్య సంఘం నాయకులు రాయచోటి సుధాకర్, వంకదారు శ్రీనాథ్‌గుప్తా, బద్రి, శ్రీధర్, విశ్వనాథ్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. నిరుపేదల జీవితాల్ల వెలుగు నింపాలనే సంకల్పంతో గతంలో కూడా వందల మందికి ఉచిత కంటి ఆపరేషన్లు చేయించడంతోపాటు సంతానం లేని వారికి ఉచిత వైద్యపరీక్షల శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్ననరు. ఈ శిబిరంలో మమతాశ్రీ, గీత, కవితశ్రీ, బిందు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే నాపై కక్ష్య సాధింపు సరికాదు



**నందవరం, నవంబర్05, ప్రభాతవార్త ;** మండలకేంద్రమైన నందవరంలో టీడీపీ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ వెంబడి ప్రయాణం చేస్తున్న దేశాయ్ కుటుంబంపై మాజీ ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్‌రెడ్డి కక్ష్య సాధింపు చేస్తున్నాడని, అలాంటి కక్ష్యలు సరికావని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ మాధవరావు దేశాయ్, మాజీ ఎమ్మెల్యేపై నిప్పులు చెరిగారు. ఆదివారం ఆయన స్వగృహంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమస్యలు ప్రజలకు, టీడీపీ పార్టీ అధిష్టానానికి తెలియాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2013 పంచాయతీ ఎన్నికల్లో కూడా టీడీపీ అభ్యర్థిగా నన్ను దిగనివ్వకుండా స్వయానా జయనాగేశ్వర్‌రెడ్డి మాధవరావుకు ఒక్క ఓటు కూడా వేయకూడదని నాయకులు కలిసి ప్రచారం చేశారు. అయినా పంచాయతీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన తర్వాత అదే మాజీ ఎమ్మెల్యేకు పూలమాలలు వేసి ఘనస్వాగతం పలికిన మనసున్న కుటుంబం మాది అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు ఎమ్మిగనూరు మార్కెట్‌యార్డు చైర్మన్‌గా నన్ను ఎన్నుకున్న తర్వాత ఉప ముఖ్యమంత్రివర్యులు నా ప్రమాణ స్వీకారానికి వస్తే మా గ్రామంలో ఉన్నటువంటి కొంతమంది నాయకులు విషయ ఉద్దేశాలతో స్టేట్ తెచ్చిన వారిని కూడా ఈయన ఏమీ చేయలేకపోయాడని విమర్శించారు. నందవరం గ్రామంలో నన్ను ఉత్తుత్తి చైర్మన్ అని బ్యానర్ వేయించిన కూడా అట్టివారిపై ఎలంటి చర్యలు తీసుకోలేకపోయాడు ఈ మాజీ ఎమ్మెల్యే... ఇంత జరిగినా కూడా పార్టీని విడవకుండా మాజీ ఎమ్మెల్యే వెంట నడుస్తుంటే ఈయన మాత్రం నాకు ఎటువంటి సమాచారం లేకుండా పార్టీకి ద్రోహం చేసిన వ్యక్తులతో చేతులు కలిపారన్నారు. మాజీ ఎమ్మెల్యే నుంచి నేనే కాకుండా మండలంలోనూ అటు నియోజకవర్గంలోనూ ముఖ్యమైన టీడీపీ నాయకులు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం పార్టీ అధిష్టానం మాజీ ఎమ్మెల్యే గర్వాన్ని అణిచివేసి నాయకులకు, కార్యకర్తలకు న్యాయం చేయాలని అధిష్టానాన్ని కోరారు.

## దళిత యువకునిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**నందికొట్కూరు,నవంబర్ 5,ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా కల్కిచర్లలో దళిత యువకునిపై దాడి చేసిన వారిపై వెంటనే కేసులు నమోదు తగు చర్యలు తీసుకోవాలని టి.డి.పి. నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నంద్యాల పార్లమెంట్ టిడిపి సీనియర్ నాయకులు మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు టి.డి.పి. ఇన్‌చార్జ్ గౌరు వెంకటరెడ్డి, పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు పట్టణంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ టిడిపి నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జయసూర్య, న్యాయవాది నాగముని, బండి జయరాజ్ మాట్లాడుతు రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా వైకాపా ప్రభుత్వంలో దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు, అక్రమ కేసులు విపరీతంగా పెరిగి పోయాయని, దళితులకు ఈ ప్రభుత్వంలో రక్షణ కరువయ్యిందని, అధికార పార్టీ రౌడీ మూకలు రెచ్చిపోయి దాడులకు పాల్పడుతున్న నోరుమెదపని సి.యం.వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. వైకాపా నాయకులు ప్రజలను మభ్యపెట్టేందుకు చేపట్టిన సామాజిక న్యాయ బస్సు యాత్ర చేసే నైతికత జగన్ ప్రభుత్వానికి లేదని, సైకో ప్రభుత్వం వెంటనే పోవాలని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కౌన్సిలర్ బాస్కర్‌రెడ్డి, జమీల్, రసూల్, మోహన్, రాజు, రాజన్న, శాంతిరాజు, ఏసేపు,కుమార్, వెంకటేష్, సురేష్, రగడ తదితరులు పాల్గొన్నారు.

## చేసిన వాగ్దానాలు నెరవేర్చకపోగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు



**హొళగుంద,నవంబరు 5,ప్రభాతవార్త :** ప్రభుత్వాలు ఎన్నికల వేలలో చేసిన వాగ్దానాలు నెరవేర్చకపోగా ప్రతీకార,ప్రజా వ్యతిరేక విధానాలను,మతపరమైన సమస్యలను సృష్టించి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎస్‌డిపిఐ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్లా ఖాన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హఫీజ్ అతావుల్లా ఖాన్‌లు అన్నారు. ఆదివారం హొళగుందలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ అర్థరహిత విధానాలను అవలంభిస్తూ ప్రజలపై పెనుభారం మోపుతున్నారన్నారు. ముడిచమురు ధరలు తగ్గిన అధిక పన్నులు విధిస్తూ పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలను పెంచుతూ పోతున్నారన్నారు. జీఎస్టి విధానంలో సామాన్యులకు భారం మోపుతూ కార్పోరేట్ సంస్థలకు రాయితీలు ప్రకటిస్తూ రెట్ ఆఫ్ పేరుతో వారి అప్పులను మాఫీ చేయడం జరుగుతుందన్నారు. ఉన్నత విద్యాసంస్థలు ఏర్పాటు చేయకపోగా నూతన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టి దేశభవిష్యత్తుతో ఆటలాడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికలకు సర్వం సన్నద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తమ తమ రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనిచేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రం మొత్తం ఆదాయాన్ని వెచ్చించిన నవరత్నాలు పేరుతో ప్రజలకు చేసిన వాగ్దానాన్ని నెరవేర్చలేకపోతున్నారన్నారు. బడుగు,బలహీన వర్గాల అభివృద్ధికి ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ప్రజలపై చెత్త పన్ను వేసి,విద్యుత్ చార్జీలు పెంచి భారం మోపుతున్నారన్నారు. రహదారుల వ్యవస్థ చెప్పుకోనవసరం లేదని అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా కేవలం హామీలకే పరిమితమవుతున్నారు కానీ వారిలో ఎటువంటి మార్పు లేదని వాపోయారు. ఈ కార్య క్రమంలో ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు సైఫుల్లా,ప్రధాన కార్యదర్శి రహిమాన్,కమిటీ సభ్యులు హరుణ్,ఎస్ఎండి షఫీ,భాష,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నేడే విధ్యుత్ చార్జీల పెంపుదలపై ప్రజా బ్యాలెట్



**నందికొట్కూరు,నవంబర్ 5,ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా ఈ నెల 6న పటేల్ సెంటర్‌లో ప్రజా బ్యాలెట్ నిర్వహించడం జరుగుతుందని సి.పి.యం.పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నాగేశ్వరావు తెలిపారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు నరేంద్రమోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణ చేసి రైతు బోర్లకు మీటర్లు, గృహాలకు స్మార్ట్ మీటర్లు బిగించబోతున్నారని, 2014 నుంచి ట్రూ అప్ సర్దుబాటు చార్జీల పేరుతో 23వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీలను మోపారని ఆయన తెలిపారు. 2000లో టిడిపి హయాంలో విద్యుత్ రంగాన్ని జెన్కో, డిస్కో,ట్రాన్స్ మూడు ముక్కలు చంద్రబాబు ప్రైవేటీ కరణ చేస్తే వాటికి వ్యతిరేకంగా ఆనాడు కమ్యూనిస్టులతో కలిసి వై.యస్.రాజశేఖర్‌రెడ్డి ఆంధోళన చేశారని, నేడు జగన్ నరేంద్రమోడీకి తలొగ్గి విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరణకు చేసి రైతులను నాశనం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.పక్కీర్‌సాహెబ్, టి.గోపాలక్రిష్ణ, బాలయ్య, నారాయణ పాల్గొన్నారు.

## ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ 16వ వార్షికోత్సవ వేడుకలు



**ఆదోనిటౌన్, నవంబర్05, ప్రభాతవార్త;** ఏపీడబ్ల్యూజేఎఫ్ 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం పట్టణంలోని ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా గౌరవాధ్యక్షుడు నాగరాజు, అధ్యక్షుడు బసవరాజు, ఉపాధ్యక్షులు ఉరుకుందప్ప, విజయ్, కార్యదర్శి మునియప్ప, సహాయ కోశాధికారి పురుషోత్తం మాట్లాడారు. ఏదైనా సమస్య వస్తే అందరూ ఏకమై ముందుండి సమస్యను పరిష్కరించాలని పిలుపునిచ్చారు. నాయకులు సుధాకర్, షంషేర్‌ఖాన్, చంద్ర, మురళి, రఘు, చక్రవర్తి, చంద్ర, మల్లి తదితరులు పాల్గొన్నారు.

## 7న జరిగే రైతు గర్జన ర్యాలీని జయప్రదం చేద్దాం



**దేవనకొండ,నవంబరు 5,ప్రభాతవార్త :** ఈ నెల 7న కర్నూలు నగరంలో రాజ్‌విహార్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు జరగబోయే రైతుగర్జన ర్యాలీకి ఆలూరు నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మహేంద్రనాయుడు పిలుపునిచ్చారు. ఈ ర్యాలీ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బాబురావు,లక్ష్మీనరసింహయాదవ్‌ల ఆధ్వర్యంలో చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని,కరువు నియంత్రణకు చర్యలు చేపట్టి రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని ప్రభుత్వాన్ని మేలుకొలిపే విధంగా కాంగ్రెస్ పార్టీ ముందుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి ,సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి,పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,ఏపి ఇంచార్జ ఏసిసి సెక్రెటరీ మాయప్పన్,మాజీ రాజ్యసభ సభ్యులు మీడియా చైర్మన్ తులసిరెడ్డి,ఏపి వర్కింగ్ ప్రెసిడెంట్,ఉమ్మడి జిల్లాల ఇంచార్జ మస్తాన్‌వలి,చింతామోహన్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దలు సుధాకర్‌బాబులు ముఖ్యఅతిథులుగా పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో దేవనకొండ మండల అధ్యక్షులు శ్రీనివాసులు,కాశీం,నియోజకవర్గ సహాయ కార్యదర్శి నాగార్జున,యశ్వంత్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై జరుగుతున్న దాడులు అపాలి -టిడిపి నేతలు



**కర్నూలు న్యూసిటి, నవంబరు 5, ,ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరుగుతున్న దాడులను వెంటనే అపాలని కర్నూలు టిడిపి నేతలు అన్నారు. నగరంలోని పాతబస్టాండ్‌లో వున్న అంబేద్కర్ విగ్రహం వద్ద నగర అధ్యక్షులు నాగరాజు అధ్వర్యంలో దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తు నిరసన తెలిపారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ప్లకార్డులు పెట్టుకొని నినాదాలు చేశారు. ఈప్రభుత్వంలో దళితులపై దాడులు పెరిగిపోయాయన్నారు. నానా ఇబ్బందులకు గురిచేస్తు బాధపెట్టడం మంచిది కాదన్నారు. దళితులకు, తెలుగుదేశం పార్టీ ఎప్పటికి అండగా ఉంటుందని చెప్పారు. దళితులపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నేతలు పోతురాజు రవి, జేమ్స్, తిమ్మోజి, బొలెద్దుల రామకృష్ణ, సుంకన్న, గున్నామార్క్, యేసు, సామన్న, జహంగీర్, బాషా, ప్రభాకర్, తిలక్, అఖీల్, వార్డు ఇంచార్జీలు పాల్గొన్నారు.

## 5,343 ఎకరాల్లో పంట నష్టం

### - కరువు మండలంగా గడివేముల

**గడివేముల, నవంబర్05; ప్రభుత్వం** గడివేముల మండలాన్ని తీవ్ర కరువు మండలంగా ప్రకటించిందని మండల వ్యవసాయ అధికారి హేమసుందర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. మొత్తం 5,343 ఎకరాల్లో పంటలు నష్టపోయాయని, రూ.5.58 కోట్లు పైగా పంట నష్ట పరిహారం అందించాలని నివేదికలు తయారు చేసి ప్రభుత్వానికి పంపుతున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతిఒక్క రైతుకు నష్టపరిహారం అందించాలని నివేదించనున్నామని చెప్పారు. ప్రభుత్వం తొందరలోనే పంట నష్టపరిహారం అందించే అవకాశం ఉందని ఆయన తెలిపారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసహాయం చేసిన టిడిపి నేత బండి జయరాజు



**పగిడ్యాల, నవంబరు 5,ప్రభాతవార్త :** అకస్మింగా మృతిచెందిన నిరుపేద మృతురాలికి నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి మాజీ ఇన్‌చార్జ్ బండి జయరాజు రూ.5000లు ఆర్థికసహాయంఅందించినట్లు పగిడ్యాల మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు పగడం శేఖర్ ఆదివారం తెలిపారు. నందిట్కూరు పట్టణంలోని ఎబిఎం పాలెంకు చెందిన నిరుపేద జె.యశోద(30) అనారోగ్యంతో మృతిచెందిన సమాచారం తెలియడంతో నందికొట్కూరు నియోజకవర్గం మాజీ టిడిపి ఇన్‌చార్జ్ బండి జయరాజు యశోద మృతదేహాన్ని సందర్శించి పూలమాలువేసినివాళ్ళుఅర్పించారు.మృతురాలి భర్త రామాంజనేయులుకు రూ.5000లు ఆర్థికసహాయం అందించినట్లుపగిడ్యాల మండలం ఎస్సీసెల్ అధ్యక్షుడు పగడం శేఖర్ తెలిపారు. బండి జయరాజు మృతురాలి కుటుంబసభ్యులను ఒదార్చి మృతికి సంతాపంతోపాటు ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈకార్యక్రమంలో స్థానిక కాలనీవాసులు నిమ్మకాయల మోహన్,కళాకారు.పాలమ్రి నాగరాజు,ప్రభుకుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏపిడబ్ల్యుజెఎఫ్ ఆవిర్భావ దినోత్సవం



**ఆలూరు,నవంబరు 5,ప్రభాతవార్త :** ఏపిడబ్ల్యుజెఎఫ్ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక జ్యోతిబసు భవనంలో గౌరవ అధ్యక్షులు పాండురంగ అధ్యక్షతన కేక్‌కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి,ఏపిడబ్ల్యుజెఎఫ్ వర్ధిల్లాలి అని నినాదాలు చేశారు. అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యుజెఎఫ్ తాలుక అధ్యక్షుడు మోహన్‌రాజు,కార్యదర్శి కృష్ణ,రవి,జగదీష్,సాయి,డివైఎఫ్ఐ నాయకులు మైనా,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రహదారుల భద్రతను పట్టించుకోని అధికారులు,నాయకులు

**ఆదోని రూరల్,నవంబరు 5,ప్రభాతవార్త :** వరుసగా రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు మరణిస్తున్నా అధికారులు,నాయకులు రహదారుల భద్రతను పట్టించుకోవడం లేదని ఆదోని జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎ నూర్ అహ్మద్ ఆరోపించారు. ఆదివారం పట్టణంలోని బైపాస్ పక్కన ఏపుగా పెరిగి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న ముళ్లచెట్లను ఆయన తన సొంత ఖర్చులతో తొలగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఓట్లతో గెలిచే నాయకులు,ప్రజల డబ్బును జీతంగా తీసుకునే అధికారులు ప్రజల ప్రాణాల రక్షణ భాద్యతను గాలికి వదిలేయటం సిగ్గుచేటన్నారు. రోడ్ల మధ్యలో డివైడర్లు,వీధిదీపాలు లేక ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరించడం శోచనీయమన్నారు. వరుస ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు పోతుండడంతో చలించిన నూర్ అహ్మద్ తన సొంత డబ్బుతోనే బైపాస్‌పై వీధిదీపాలు బిగిస్తామని ప్రకటించారు. రాబోయే రోజుల్లో ప్రజల కష్టాల్లో అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వసీంసాహెబ్,నరేంద్రయాదవ్,రామలింగయ్య,లవకుమార్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల హక్కులకై ఉద్యమించాలి అర్హులైన జర్నలిస్టుందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### - ఘనంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



**నంద్యాల, నవంబరు 05, ప్రభాతవార్త:** ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ రంగంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఫెడరేషన్ వ్యవస్థాపకుడు, జిల్లా ఉపాధ్యక్షుడు మాదాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో 16వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పట్టణ అధ్యక్షులు శివ, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మౌలాలి, పట్టణ కార్యదర్శి జగన్మోహన్, ఉపాధ్యక్షులు జాషువా, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై, వారి హక్కుల పరిరక్షణ కోసం ఏపీడబ్ల్యూజేఎఫ్ 16ఏళ్ల నుండి పోరాటం చేస్తుందన్నారు. జర్నలిస్టుల హక్కులు హరించుకుపోతున్నాయని మీడియాకు స్వేచ్ఛ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులకు అనుకూలంగా లేకపోతే మీడియాను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడం సమంజసం కాదన్నారు. వర్కింగ్ జర్నలిస్టుందరికి రాష్ట్ర ప్రభుత్వం 3సెంట్లు కేటాయించడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఇళ్లస్థలాలు ప్రతి ఒక వర్కింగ్ జర్నలిస్టు లబ్ధి పొందేలా ప్రభుత్వం విధి విధానాలు రూపొందించాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, మురళి, సుబ్బరాయుడుతోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సన్నద్ధం కావాలి



**నంద్యాల టెక్కె, నవంబరు 05, ప్రభాతవార్త:** ప్రజా కార్మిక రైతు విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సన్నద్ధం కావాలని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. విప్లవోద్యమ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఏపీటీఎఫ్ కార్యాలయంలో చంద్ర పుల్లారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నవాళులర్పించారు. డివిజను కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ నవంబరు నెలలో విప్లవోద్యమంలో పాల్గొన్న ఎందరో నాయకులు అమరులు అయ్యారని అందులో భాగంగానే మొదటి వారంలో అమర వీరుల వారోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. భూమికొరకు, భుక్తి కొరకు, దేశ విముక్తి కొరకు జరిగిన పోరాటంలో అశువులు బాసిన విప్లవోద్యమ నాయకులకు నివాళులర్పించడం జరుగుతుందన్నారు. దేశంలో దోపిడి లేని, మెరుగైన సమాజం కొరకు పోరాటాలు చేసి ఎందరో అశువులు బాసారని వారి స్ఫూర్తితో సమ సమాజం నిర్మాణం కోసం పోరాటాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎస్ఎండీ.రఫీ, ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి ఎస్.చౌడప్ప, నాయకులు ఎస్.మహమ్మద్, రఫీ, మాబాషా, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి



**చాగలమర్రి,నవంబర్5,ప్రభాతవార్త:** ఈనెల 11వ తేదిన హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరగనున్న మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు వేణుగోపాల్ పిలుపునిచ్చారు.ఆదివారం చాగలమర్రి పట్టణంలోని కొత్త ఎస్సీ కాలనీలో విశ్వరూప మహాసభ గోడపత్రికను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో ఇంటింటికి వెళ్లి మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జోసఫ్,బాలనరసింహుడు,శేఖర్,చంద్ర,ప్రకాష్, రాజేష్,విజయ్,బాబు,ప్రభాకర్, నరసింహ,ఏసన్న,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# నూతన సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీదేవి...

**- పుల్లగుమ్మిలో రూ.48.30లక్షల రుపాయలతో నిర్మించిన నూతన సచివాలయంను ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీదేవి...**



**వెల్దుర్తి,నవంబర్5,ప్రభాతవార్త :** ఇది ప్రజల ప్రభుత్వమని ఇక్కడ ప్రజాసంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవి అన్నారు.మండలంలోని పుల్లగుమ్మి గ్రామంలో రూ.48.30లక్షల రుపాయల నిధులతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే శ్రీదేవి,గ్రామ ఎంపిటిసి,వైకాపా నాయకులు నాగార్జునరెడ్డి,సర్పంచ్ వెంకటేశ్వరమ్మ,నాయకులు,అధికారులతో కలిసి ఆదివారం పూజాకార్యక్రమాలతో రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు పుల్లగుమ్మికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామ వైకాపా నాయకులు నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా,మేళతాళాలు,పూలతో ఘనస్వాగతం పలికారు.గజమాలతో ఎమ్మెల్యేను సత్కరించారు.సచివాలయం ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్కరు తమకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందలేదని బాధపడే సమస్య ఉండకూడదనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (జగనన్న) ఈ సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టారన్నారు.దీంతో దాదాపు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించి 500 సేవలు ప్రజలకు వారి గ్రామంలోని సచివాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు.అవినీతికి.వివక్షతకు తావు ఇవ్వకూడదని,పరిపాలన అన్నది ప్రజలకు చేరువ కావాలన్నది జగనన్న వైకాపా ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శివరాముడు,పిఆర్ ఏఇ సురేంద్రనాథ్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి,బ్రహ్మగుండం ఛైర్మెన్ బొమ్మన పెద్దిరెడ్డి,సచివాలయం,గృహసారథుల మండల కన్వీనర్,మాజీ జడ్పీటిసి సభ్యులు సమీర్‌రెడ్డి,పుల్లగుమ్మి నాగార్జునరెడ్డి,సర్పంచ్ వెంకటేశ్వరమ్మ,బొమ్మిరెడ్డిపల్లిపల్లి మధుసూధన్‌రెడ్డి,మల్లెపల్లి అనంతరెడ్డి,అల్లుగుండు శ్రీరాంరెడ్డి,రామళ్లకోట రాధాక్రిష్ణారెడ్డి, మాధవస్వామి,బుక్కాపురం శంకర్‌రెడ్డి,జి.యస్.ఆరిఫ్,హాఫీజ్,సచివాలయం ఉద్యోగులు,వైకాపా నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 'జగనన్న పాలన దేశానికే ఆదర్శం -ఎమ్మెల్యే కాటసాని"

**- తుమ్మలపెంటలో కాటసానికి అడుగడుగునా నీరాజనం ..**
**- ప్రజల సమస్యలను ఓపికతో విన్న ఎమ్మెల్యే కాటసాని**



**తుమ్మలపెంట(కొలిమిగుండ్ల), నవంబరు 5, ప్రభాతవార్త :** పార్టీలు, కుల మతాలకతీతంగా ప్రజలందరికీ నేరుగా వారిఖాతాలకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్యమంత్రి జగనన్న పాలన దేశానికే ఆదర్శమని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, పేర్కొన్నారు. ఆదివారం ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డితో కలిసి కొలిమిగుండ్ల మండలంలోని తుమ్మలపెంట గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామ వైసీపీ నాయకులు తోట మల్లేశ్వరరెడ్డి, బాలదస్తగిరిరెడ్డి, శివలింగారెడ్డి, లక్ష్మీరెడ్డి, పెద్దిరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో వందలాది కార్యకర్తలు మొదలుకొని సామాన్య ప్రజలు, మహిళలు సైతం పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యే కాటసానికి ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పర్యటనతో తుమ్మలపెంట గ్రామ వైసీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీచైర్మేన్ ఎర్రబోతుల పాపిరెడ్డిని ఇంటింటికీ తిరిగి, ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ పథకాలు, వారికి చేరిన వివరాలను ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను ఎంతో ఓర్పుగా విన్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వైసీపీ అందిస్తున్న సంక్షేమ పథకాలు అగకుండా వుండాలంటే, వైసీపీ తిరిగి అధికారంలోకి రావాలని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల ఖాతాల్లో నేరుగా సంక్షేమ పథకాలు చేరవేస్తున్న సిఎం జగనన్నను మరోసారి ఆదరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని ప్రజలను కోరారు.

# ఒక్క చెరువుకు నీళ్ళు నింపలేదు



## ప్రజలను బుగ్గన మోసం చేస్తున్నారు
## టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జీ ధర్మారం



**ప్యాపిలి నవంబరు5(ప్రభాతవార్త):** హంద్రీనీవా నుండి చెరువులకు నీటి నింపే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చేత ప్రారంభోత్సవం చేశారే తప్ప ప్యాపిలి, డోన్ మండలాలలో ఒక్క చెరువుకు కూడ నీటిని నింపలేదని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జీ ధర్మారం సుబ్బారెడ్డి ధ్వజమెత్తారు. ప్యాపిలి మండలంలోని గార్లదిన్నె, జలదుర్గం, ఎన్.రంగాపురం, వెంగళాంపల్లె, ప్యాపిలి, కలుచట్ల గ్రామాలలో పంటలను నష్టపోయిన పోలాలను, ఎండిపోతున్న చెరువులను ఆదివారం టిడిపి వ్యవసాయ స్టిరింగ్ కమిటి నాయకులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పత్తిపాటి పుల్లారావు, బిసి.జనార్ధన్‌రెడ్డి, నల్లమిల్లి రామక్రిష్ణారెడ్డి, మార్రెడ్డి శ్రీనివాసరెడ్డిలు పర్యటించి రైతులను అడిగి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జీ ధర్మారం మాట్లాడుతూ నియోజకవర్గంలోని డోన్, ప్యాపిలి మండలాన్ని కరువు మండలాలుగా ప్రకటించక పోవడం నియోజకవర్గంపై బుగ్గనకు ఎంతప్రేమ ఉందో అర్ధం అవుతుందని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రచార ఆర్భాటాల కోసమే ముఖ్యమంత్రిని రప్పించి కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ధ్వజమెత్తారు. గత టిడిపి ప్రభుత్వంలో చేసిన 70శాతం పనులే తప్ప వైకాపా ప్రభుత్వం చేసిందేమి లేదన్నారు. వ్యవసాయ స్టిరింగ్ కమిటి సభ్యులు ప్యాపిలి, డోన్ మండలాలను కరువు మండలాలుగా ప్రకటించే విధంగా ప్రభుత్వంపై వత్తిడి చేయాలని కోరారు. అదే విధంగా నియోజకవర్గంలోని 77 చెరువులకు హంద్రీనీవా నీటిని నింపడానికి కృషి చేయాలని సూచించారు. గ్రామాలలో రైతులను కలిసి పంటనష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా మాజీ అద్యక్షులు గౌరు వెంకటరెడ్డి, జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడు, నియోజకవర్గ పరిశీలకులు కాటమయ్య, రాష్ట్ర కార్యదర్శి వలసల రామక్రిష్ణ, జిల్లా టిడిపి ఉపాధ్యాక్షులు పోలూరు వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎమ్పీపి ఆర్ఇ.రాఘవేంద్ర, నియోజకవర్గ టిడిపి సలహాదారుల కమిటి అధ్యక్షులు మురళీక్రిష్ణగౌడు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, నియోజకవర్గ యువనేత ధర్మారం గౌతంరెడ్డి, మండల టిడిపి నాయకులు ఆర్ఇ.నాగరాజు, మండల టిడిపి అధ్యక్షులు గండికోట రామసుబ్బయ్య, బిసి సెల్ అధికార ప్రతినిధి రామ్మోహన్‌యాదవ్, ఎర్రగుంట్ల వెంకటేశ్వరరెడ్డి, పట్టణ అద్యక్షులు సుంకయ్య, అంకిరెడ్డి, కార్యదర్శి సుదర్శన్, తెలుగు యువత జిల్లా నాయకులు కుమ్మరి సుధాకర్, గండికోట పెద్దరామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్05,ప్రభాతవార్త :** శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను ఆదివారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి వెంకటజ్యోతిర్మయి కుటుంబ సమేతంగా శ్రీశైల మల్లన్న దర్శనార్థమై ఆలయం వద్దకు చేరుకున్నారు.వారికి ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయబద్ధంగా ఆలయ సహయ కార్యనిర్వహణాదికారి ఐ.ఎన్.వి.మోహన్,హరిదాసులు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.తదనంతరం వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో అర్చకస్వాములు,వేదపండింతులు వేధశీర్వాచనాలు వల్లించి తీర్థప్రసాదాలను అందించారు.తదుపరి ఆలయ అదికారులు శేషవస్త్రములతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను అదించిన శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటమును భహుకరించారు.

## తీగల వంతెన టెండరును రద్దు చేయండి



**కోవెలకుంట్ల,నవంబరు 5,ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం కృష్ణానదిపై నిర్మించడానికి మంజూరు చేసిన తీగల వంతెన వంతెన టెండరు రద్దు చేసి బ్రిడ్జి కం బ్యారేజ్ నిర్మించాలని రాయలసీమ జాయింట్ యాక్షన్ కమిటి సభ్యులు కామని వేణుగోపాల్‌రెడ్డి కోరారు.అదివారము అయన కోవెలకుంట్లలో విలేకర్లతో మాట్లాడుతూ కృష్ణానది మీద 167కె జాతీయ రహదారి నిర్మాణములో బాగంగా నిర్మించ బోయే తీగెల వంతెన నిర్మాణానికి టెండరు పలిచారని దానిని రద్దు చేసి బ్రిడ్జి కం బ్యారేజి నిర్మాణము చేపట్టాలని కోరారు.,రాయలసీమకు పోతిరెడ్డిపాడు ద్వారా నీల్లు అందాలంటే 120కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీశైలం ద్యాంనుంచి రావాలని అది 854 అడుగులే వుంటేనే పోతిరెడ్డిపాడుకు సవ్యంగా నీల్లు అందుతాయిని చెప్పారు.కేంద్ర ప్రభుత్వం 167జాతీయ రహదారి నిర్మాణం కోసం అదే కృస్ణా నదిపై తీగల వెంతెన సుమారు 1400 వ oదల కోట్ల రూపాయలతో నిర్మాణము కోసం టెండరు పిలిచారని చెప్పారు. తీగల వంతెన నిర్మాణము వలన రాయలసీమ త్రాగు, సాగు నీటి ఎద్దడి తీరదని కేవలము పర్యాటకులు పర్యటించడానికి మాత్రమే పనికి వస్తుందని చెప్పారు. అదే అందమైన బ్రిడ్జి కం బ్యారేజి 1000 కోట్ల రూపాయలతోనే నిర్మాణము పూర్తియి రాయలసీమ, పోతిరెడ్డిపాడుకు శాశ్వతముగా నీరు అందిస్తుందని చెప్పారు. అది కా క శ్రీశైలం ద్యాంకు వరద పోటును తగ్గిస్తూ బురద పేరుకోకుండా కూడా తగ్గిస్తుందని చెప్పారు. బ్రిడ్జి కం బ్యారేజి వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయని ఒక్క సారి ఈ తీగెల వంతెన నిర్మాణము టెండరుపై కేంద్రము పునరాలోచించాలని అయన విజ్ఞప్తి చేశారు.

## నగర పంచాయతీ చుట్టు నాగరికతకు చిహ్నాలైన రహదారుల అభివృద్ధి

**- నేడు రూ.27కోట్ల రోడ్లు,ఆర్‌బీకే,అర్బన్‌హెల్త్ సెంటర్,బల్క్‌మిల్క్ కేంద్రాలను ప్రారంభించనున్న ఆర్థిక మంత్రి బుగ్గన**



**బేతంచెర్ల,నవంబర్5,ప్రభాతవార్త:** నగర పంచాయతీ చుట్టు నాగరికతకు చిహ్నాలైన రహదారుల అభివృద్ధిని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రత్యేక చొరవతో అభివృద్ధి చేయడం జరుగుతుంది.పట్టణం నుండి కర్నూలుకు వెళ్ల రహదారి నుండి బనగానపల్లె రహదారిలోని కేజీబీవీ స్కూల్ వరకు రూ.19కోట్లతో వేసిన డబుల్‌రోడ్డుతోపాటు రావ్‌బహదూర్ శేషారెడ్డి విగ్రహన్ని,డోన్ సర్కిల్ నుంచి వేసిన రూ.8కోట్ల రహదారిని రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి సోమవారం ప్రారంభించనున్నారు.అలాగే ఇప్పటికే నంద్యాల రహదారిని ప్రారంభించడం జరిగింది.బేతంచెర్ల నుండి వెల్దుర్తి వెళ్లే డబుల్‌రోడ్డు రహదారి పనులు వేగవంతంగా జరుగుతున్నాయి.అలాగే సోమయాజులపల్లె నుండి డోన్ వరకు రూ.340బి జాతీయ రహదారిని రూ.700కోట్లతో వేయడం జరుగుతుంది.వీటితో బేతంచెర్ల నగర పంచాయతీ చుట్టు నాగరికతకు చిహ్నాలైన రహదారులను వేయడంతో ప్రత్యేక శోభ సంతరించుకుంటుంది.అలాగే మండల పరిధిలోని హెచ్ కొట్టాలల్లో ఆర్థిక మంత్రి బుగ్గన సోమవారం రైతుభరోసా కేంద్రం,అర్బన్‌హెల్త్ సెంటర్ క్లినిక్‌తోపాటు బల్క్‌మిల్క్ కేంద్రాలను ప్రారంభించనున్నారు. వీటితోపాటు పలు విద్యాసంస్థలు,అంతర్గత రహదారులు వేయడంతో మండలంలో అభివృద్ధి కనివిని ఎరుగని విధంగా కొనసాగుతుందని పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## వైసిపి నుండి టిడిపి పార్టీలో చేరిక

**:-కండువాలు కప్పి ఆహ్వానించిన తిక్కారెడ్డి**

**చిలకలడోణ(మంత్రాలయం),నవంబర్ 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిలకలడోణ గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు ఆదివారం టిడిపి పార్టీలో చేరారు.గ్రామానికి చెందిన సుమారు 50 కుటుంబాలు క్లస్టర్ ఇంఛార్జ్ ఎల్లారెడ్డి.మాజీ సర్పంచ్ హనుమంతు ఆధ్వర్యంలో సర్పంచ్‌గా పోటీచేసిన బోయ తిక్కయ్యతో పాటు వారి అనుచరులు పార్టీలో చేరారు.వీరికి టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ టిడిపి పార్టీ విజయానికి కష్టపడి పనిచేయండి మీకు సకాలంలో తగిన గుర్తింపును



ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి,అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నాం

- మాజీ ఎమ్మెల్యే భూమా



**నంద్యాల, నవంబరు 5,.ప్రభాతవార్త ప్రతినిధిః** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దళితులపై దాడులను ఖండిస్తు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ఆదివారం నంద్యాల నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ భూమా బ్రహ్మనందరెడ్డి అధ్వర్యంలో బొమ్మలసత్రంలో వున్న అబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా భూమా మాట్లాడుతూ రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తున్నామని వైసీపీ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో శాంతిభద్రతలకు చోటులేకుండా పోయిందని విమర్శించారు. బొమ్మలసత్రంలో వున్న డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రధాన కూడలిలో పెట్టాలని దళిత నాయకులు, దళిత ప్రజాసంఘాలు ఎన్ని సార్లు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డిని అడిగినా, వినతిపత్రాలు ఇచ్చిన కూడ పట్టించుకోకుండా ఉన్నారని 2024లో టిడిపి ప్రభుత్వం వచ్చిన తరువాత నంద్యాల ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని భూమా హామి ఇచ్చారు. నంద్యాల నియోజకవర్గ ఎస్సీ సామాజిక వర్గం, నాయకులు కార్యకర్తలు మరియు కౌన్సిలర్లు, వార్డు ఇంచ ర్జీలు, గ్రామ నాయకులు టిడిపి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయండి



**ఆదోని రూరల్,నవంబరు 5,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆద్వర్యంలో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అధ్యక్షతన ఈ నెల 7న ఉదయం 11గంటలకు జరగబోయే చలో కర్నూలు కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బి నీలకంతప్ప పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ రైతు ఆత్మహత్యలు, రైతాంగ సమస్యలపై భారీ ర్యాలీ ప్రదర్శన కార్యక్రమం జరుగుతుందన్నారు. పెద్దఎత్తున పార్టీ శ్రేణులు,యువజన నాయకులు, అనుబంధ సంఘాలు,కార్యకర్తలు,రైతులు పెద్దఎత్తున ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో పట్టణ కార్యనిర్వాహణ అధ్యక్షులు దిలీప్‌దోక,రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మారుతిరావు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవిశెట్టి వీరేష్,కాంగ్రెస్ కార్యదర్శి సాయినాథ్,యువ నాయకులు శ్రీనిత్,సుంకన్న,మాణిక్యరాజు,రామన్న యాదవ్,వెంకటేశులు తదితరులు పాల్గొనా న్నరు.

## ఇది విధ్యుత్ స్థంభమేనా



**నందికొట్కూరు,నవంబర్ 5,ప్రభాతవార్త:** పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో విధ్యుత్ స్థంభాలకు ఉన్న వైర్లను చూసి ప్రతి ఒక్కరు ముక్కున వేలేసుకొని చూస్తున్నారు. విధ్యుత్ స్థంభానికి ఇతర సంస్థల వారు కాని లేదా వ్యాపారానికి సంభధించిన ప్రకటనల బోర్డులు కట్టాలంటే తప్పని సరిగా మున్సిపాల్టి అనుమతి తప్పని సరి. అయితే పట్టణంలో ఎక్కడ చూచిన విధ్యుత్ స్థంభాలకు డిష్ వైర్లు,నెట్ వర్క్ విధ్యుత్ స్థంభం కనబడనంతగా వైర్లతో నింపి వేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన మున్సిపల్ అధికారులు, విధ్యుత్ అధికారులు ఉదాసీనతతో వ్యవహరించడం వలన ప్రైవేట్ సంస్థలు విధ్యుత్ స్థంభాలను ఆక్రమిస్తున్నారనే విమర్శలు వినిపిస్తూన్నాయి. అంతే కాక మోతాదుకు మించి విధ్యుత్ స్థంభానికి కట్టలు కట్టలుగా చుట్టిన వైర్లు భూమిని తాకే స్థితిలో ఉండడంతో చిన్నారులు ఆడుకుంటు వాటిని పట్టుకుంటే ఏదైన ప్రమాదం జరిగితే ఎవరు భాధ్యత వహిస్తారని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటి కైన సంభంధిత అధికారులు నిభంధనలకు విరుద్ధంగా విధ్యుత్ స్థంభాలకు చుట్టిన వైర్ల కట్టలపై తగు చర్యలు తీసుకోవాలని స్తానికులు కోరారు.

## నీటి సమస్యను పరిష్కరించిన మాజీ ఎమ్మెల్యే భూమా



**నంద్యాల, నవంబరు 5,.ప్రభాతవార్త ప్రతినిధిః** కెసి కెనాల్ నూనెపల్లె ఛానల్ కింద ఉన్న రైతునగరం, గోస్పాడు, ఎం చింతకుంట్ల, జూనేపల్లె, కానాల, పాండురంగాపురం, మిట్నాల, బ్రహ్మణపల్లె, గుంతనాల, ఏ శివరామాపురం, మి శివరామపురం పుసులూరు గ్రామాలకు సంబంధించిన రైతులు నీరు పొలాలకు సరిగా రాక అనేక ఇబ్బందులు పడుతున్నామని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మ నంద రెడ్డి దృష్టికి తీసుకురాగ స్పందించిన భూమా అక్కడికి రైతులతో కలిసి కెసి కెనాల్ ఈఈ, డిఈలతో మాట్లాడి సామరస్య ంగా రైతుల నీటి పరిష్కరించారు. ఈసందర్భంగా భూమా మాట్లా డుతూ కెసి నూనెపల్లె ఛానల్ కింద వున్న నీటి విషయంలో ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా చుస్తు ఉరుకునేది లేదని హెచ్చరించారు.

## రాష్ట్రస్థాయికి ఎంపికైన కెజిబివి పాఠశాల విద్యార్థినీ



**వెల్దుర్తి,నవంబర్5,ప్రభాతవార్త :** జిల్లాస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రాజెక్టుల ప్రదర్శన జిల్లాకేంద్రమైన కర్నూలు నగరంలోని మాంటిస్సోరిలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఈనెల4న శనివారం వెల్దుర్తి కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ షాకీరాబేగం ఆధ్వర్యంలో ఎం.ఎలీనాప్రియదర్శిని పదోతరగతి,బి.మానస 9వతరగతి విద్యార్థినీలు హాజరై ఆధునిక ప్రపంచంలో మిల్లెట్స్ యొక్క ప్రాముఖ్యత అనే అంశంపై ప్రదర్శనలో వివరించారు.దీంతో వీరు జిల్లాలో మొదటిస్థానం దక్కించుకున్నారు.వీరి ప్రతిభను గుర్తించి కర్నూలు డిఇఓ రంగారెడ్డి ఆధ్వర్యంలో కర్నూలు డిసి ఆప్‌కాస్ట్ అధికారి ఎస్.రంగమ్మ,కర్నూలు డిపిసి ఆప్‌కాస్ట్ అధికారి ఎస్.ఏ.ఖాసింలు వీరిలో ఒకరైన పదోతరగతి విద్యార్థినీ ఎం.ఎలీనాప్రియదర్శినిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు.డిఇఓ చేతుల మీదుగా వీరికి షీల్డు, ప్రశంసాపత్రాలు అందించారు.ఈ విషయం తెలుసుకున్న వెల్దుర్తి కెజిబివి ప్రిన్సిపాల్ షాకీరాబేగం విద్యార్థినీలను,వీరిని ప్రోత్సహించిన సైన్స్ ఉపాధ్యాయురాలు ఎస్.ఉషారాణిలను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం,తోటి విద్యార్థినీలు,వారి తల్లితండ్రులు రాష్ట్రసాయికి ఎంపికైన విద్యార్థినీలకు శుభాకాంక్షలు తెలిపారు.

## వివాధస్పద ఏఈఓ పై చర్యలు తీసుకోవాలి



**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్05,ప్రభాతవార్త** శ్రీశైలదేవస్థానంలో వివాధస్పద, బుతుపురాణం వ్యాక్యలు చేసిన ఏఈఓ మొహన్‌పై తక్షణమే దేవదాయశాఖ ఉన్నతాదికారులు చర్యలు తీసుకోవాలని ఆదివారంనాడు విశ్వ హిందు పరిషత్ సెక్రటరి ఏ.కాశయ్య,వర్కింగ్ ప్రెసిడేంట్ జి.వి.నారాయణ,జాయింటు సెక్రటరి నాగరాజులు సంయుక్తంగా కోరారు.గతంలో ఈయన శ్రీశైలక్షేత్రంలో అన్యమత ప్రార్ధనలు చేసి హిందు మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యహరిఇంచచి విధుల్లో నుండి సస్పెండ్ అయి బదిలి అయిన వ్యక్తి తిరిగి శ్రీశైలదేవస్థానంకు చేరుకోని బుతుపురాణం వ్యాక్యలు వెలుగు చూసిన దేవదాయశాఖ ఉన్నతాదికారులు ఎటువంటి చర్యలు గైకోనకపోవడంలో అంతర్యం ఏమిటని ప్రశ్నించారు.పవిత్రమైన శ్రీగిరిక్షేత్రంలో అన్యమతస్తుల పెత్తనం ఏమిటని,శ్రీశైలదేవస్థానంలో విధులు నిర్వహించేందుకు ఏఈఓకు అర్హతలేదని చెప్పారు.అన్యమత అదికారికి క్షేత్రపాలనాధికారి వత్తాసు పలకడం సరియైనదికాదని పేర్కన్నారు.క్షేత్రంలో ఏఈఓ స్థాయిలో ఉంటూ వివాదస్పద,ఉన్నత న్యాయస్థానాలను అ గౌర పరిచే విదంగా చేసిన వాక్యలు చేసిన ఏఈఓ మొహన్ వైకరి సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిందని తెలిపారు.ఈ విషయంపై హిందు సంఘాల్లో కూడా చర్చానీయాంశంగా మారిందని వివరించారు.దేవస్థానం నియమనిబందనలు అందరికి ఒకే విధంగా అధికారులు వర్తింపచేయాలని చెప్పారు.దేవదాయశాఖ ఉన్నతాధికారులు జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి చర్యలు గైకోనాలని వారు కోరారు.

## బాపులదొడ్డిలో లోపించిన పారిశుధ్యం

**:-పాఠశాల ముందు పేరుకుపోయిన మురికినీరు**
**:-అవస్థలు పుడుతున్న విధ్యార్థులు**



**పెద్దకడబూరు,నవంబర్ 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బాపులదొడ్డి గ్రామంలో పారిశుధ్యం లోపించి డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండి దుర్వాసన వస్తున్నా తమను ఎవరూ పట్టించకోవడం లేదని గ్రామస్తులు వాపోయారు.మరి ముఖ్యంగా పిల్లలు చదువుకొనే పాఠశాల ముందు చిన్నపాటి డ్రైనేజీ అస్థవ్యస్థంగా తయారై ఇతర ఇండ్లనుండి వచ్చిన మురికినీరు అంతా పాఠశాల ము oదుకు రావడంతో తమ పిల్లలు చదువుకోలేక పోతున్నారని ఈ సమస్యనుపలుమార్లు అధికారులకు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.రోడ్లకు ఇరువపులా డ్రైనేజీ లేకపోవడం వలనే ఈ పరిస్థితి నెలకొందని ఎన్నికల మందు డ్రైనేజీలు వేస్తామని చెప్పినవారు పత్తాలేకుండా పోయారని ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు.ఇళ్ళముందున్న డ్రైనేజీలను శుభ్రపరచి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గ్రామస్తులు కోరుతున్నారు.